# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక

సంచిక : 79 | సంపుటి : 3 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | బుధవారం | 18-6-2025 | వెల : .రూ. 5.000



## విలేకరులు కావలెను

తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు
- RC ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు

-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:- 9705770909 సంప్రదించండి.




## ఫోన్ ట్యాపింగ్ కేసులో
# సంచలన విషయాలు

- ఒకేరోజు 600మంది ఫోన్ల ట్యాప్
- నక్సల్స్ సానుభూతిపరుల పేరుతో ట్యాప్
- జాబితాలో రేవంత్, ఈటెల,అరవింద్ , రఘునందన్ రావు
- మరోమారు విచారణకు హాజరైన ప్రభాకర్ రావు

**హైదరాబాద్ -జూన్17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఫోన్ ట్యాపింగ్ కేసులో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్న తరుణంలో ప్రధాన నిందితుడు, స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచి(ఎస్ఐబీ) మాజీ ఓఎస్డీ ప్రభాకర్‌రావు మరోసారి సిట్ విచారణకు హాజరయ్యారు. నాలుగో సారి సిట్ ముందు హాజరైన ఆయనను మరింత లోతుగా -మిగతా 2 లో

## రాష్ట్ర అభివృద్ధి చూసి ఓర్వలేకపోతున్న




# బీఆర్ఎస్

### పదేళ్ల అధికారంలో ఉండగా అప్పులు చేసి పోయారు



- కరెంట్ అప్పులు కూడా నెత్తిన వేశారు
- డిమాండ్‌కు తగ్గకుండా విద్యుత్ సరఫరా చేశాం
- భూపాలపల్లి జిల్లాలో పలు అభివృద్ధి పథకాలకు భట్టి శ్రీకారం
- సౌర విద్యుత్ ప్రాజెక్టుల్లో మహిళలకు భాగస్వామ్యం: శ్రీధర్ బాబు

**జయశంకర్ భూపాలపల్లి, -జూన్17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతుంటే బిఆర్ఎస్ పార్టీ ఓర్వలేకపోతుందని ఉప ముఖ్యమంత్రి భట్టి ఆరోపించారు. 10 ఏళ్ల అధికారంలో ఉన్న టీఆర్ఎస్ నేతలు బయటకి వచ్చినప్పుడు తమపై అసత్య ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఈ ప్రభుత్వం సంపాదించిన ప్రతి రూపాయిని ప్రజలకు ఖర్చు పెట్టాలనే ఆలోచన చేస్తుంది.. గతంలో సంపాదించిన ప్రతి రూపాయిని దోచాలని ఆలోచనతో ఉండేవాళ్లు అని ఆయన ఎద్దేవా చేశారు. అందుకే ఈ రాష్ట్రం అభివృద్ధి జరగలేదు, ఇక్కడ ప్రజల-మిగతా 2 లో

# 42శాతం బీసీ రిజర్వేషన్లు సాధిస్తాం



- అంతవరకు విశ్రమించేది లేదు
- రౌండ్ టేబుల్ సమావేశంలో ఎమ్మెల్సీ కవిత


**మెదక్ -జూన్17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
బీసీలకు 42శాతం రిజర్వేషన్‌లు సాధించుకుంటామని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తెలిపారు. బీసీలంతా చైతన్యం కావాలని కోరారు. కామారెడ్డిలో ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ ఎన్నికల సమయంలో ప్రకటించిన డిక్లరేషన్ సాధించే వరకు పోరాడుతామని అన్నారు. మంగళవారం మెదక్ జిల్లాలో -మిగతా 2 లో




## గోదావరి-బనకచర్ల పై
# కీలక నిర్ణయం

- నేడు ఏంపీలతో ప్రభుత్వం సమావేశం
- మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వెల్లడి

**హైదరాబాద్**
గోదావరి-బనకచర్ల లింక్‌ప్రాజెక్టు విషయంలో వపక్షాల నుంచి విమర్శలు వస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తదుపరి అనుసరించాల్సిన కార్యాచరణ కోసం తెలంగాణ ఎంపీలతో రాష్ట్ర ప్రభుత్వం సమావేశం ఏర్పాటు చేసింది. బుధవారం సాయంత్రం 4 గంటలకు సమావేశం నిర్వహించనున్నట్లు నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా -మిగతా 2 లో



## ప్రభుత్వ ఆసుపత్రిలో కలెక్టర్ కు సర్జరీ

- కరీంనగర్ కలెక్టర్‌పై సీఎం ప్రశంసలు
- ప్రభుత్వ వైద్యంలో ప్రజలకు ఆదర్శంగా పమేలా

**కరీంనగర్, జూన్ 17(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
రాష్ట్రంలో ప్రభుత్వ వైద్య వ్యవస్థపై ప్రజల్లో నమ్మకాన్ని పెంచేలా కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి స్ఫూర్తిదాయకంగా నిలిచారు. శ్వాస సంబంధిత సమస్యలతో బాధపడుతున్న ఆమె ఖరీదైన ప్రైవేట్ ఆసుపత్రులు వద్దని, స్థానిక ప్రభుత్వ జనరల్ హాస్పిటల్‌లోనే చికిత్స చేయించుకొని ప్రజలకు సానుకూల సందేశమిచ్చారు. -మిగతా 2 లో

## వందలాది కాంగ్రెస్ నేతల
# ఫోన్లు ట్యాప్

### ఈ వ్యవహారంలో కేటీఆర్ సిగ్గుతో తలదించుకోవాలి



- 2018 అసెంబ్లీ ఎన్నికల సమయంలో బీఆర్ఎస్ ఫోన్ ట్యాపింగ్‌తోనే కాంగ్రెస్ ఓటమి
- బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి
- జూబ్లీహిల్స్ పోలీసుల ఎదుట వాంగ్మూలం ఇచ్చిన టీపీసీసీ మహేష్ కుమార్

**హైదరాబాద్ -జూన్17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఫోన్ ట్యాపింగ్ కేసులో కేసీఆర్ సిగ్గుతో తలదించుకోవాలని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. ఆనాడు అధికారంలో ఉన్న కేసీఆర్, కేటీఆర్‌లు వేలాదిమంది కాంగ్రెస్ నేతల ఫోన్లు టాప్ చేశారని అన్నారు. ఈ మేరకు జూబ్లీహిల్స్ పోలీసుల ఎదుట వాంగ్మూలం ఇచ్చారు. అనంతరం టీపీసీచీఫ్ మీడియాతో మాట్లాడుతూ.. 2018 అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఓటమికి -మిగతా 2 లో



## యోగాతో ప్రపంచ
# ఐక్యతా స్ఫూర్తి

### యోగా సందేశంలో ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ,**
యోగా అనేది కేవలం వ్యక్తిగత ఆరోగ్యం గురించి మాత్రమే కాకుండా, మానవత్వం, పర్యావరణ పరిరక్షణ, ప్రపంచ ఐక్యతా స్ఫూర్తిని నెలకొల్పడానికి కూడా తోడ్పడుతుందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. జూన్ 21వ తేదీన విశాఖపట్నంలో జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమంలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని ప్రధాని పిలుపునిచ్చారు. ఈ మేరకు యోగా దినోత్సవ సందేశంతో కూడిన లేఖను ప్రధాని విడుదల చేశారు. గ్రామీణ ప్రాంత ప్రజలు యోగా కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. 'చారిత్రాత్మక యోగా ప్రస్థానం విజయవంతంగా 10 సంవత్సరాలు -మిగతా 2 లో


## భాషల ఆధారంగా
# దేశాన్ని విభజించలేం



- భారత్ ఆకాంక్షలతో కూడుకున్న దేశం
- భాషల ఆధారంగా విభజన జరగడం సరికాదు
- భాషా వివాదం నుంచి బయటపడాలి
- ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖర్

**పుదుచ్చేరి-జూన్17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
భారత్ ఆకాంక్షలతో కూడుకున్న దేశమని, భాషల ఆధారంగా విభజన జరగడం సరికాదు అని ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖర్ తెలిపారు. దేశ భవిష్యత్తులను దృష్టిలో పెట్టుకుని, -మిగతా 2 లో

# జి7 సదస్సును విడిన ట్రంప్




- పశ్చిమ ఆసియాలో మరింత ఉద్రిక్తత
- హుటాహుటిన స్వదేశం యూఎస్‌కు ట్రంప్

**వాషింగ్టన్ -జూన్17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హడావుడిగా స్వేదశం బయలుదేరి వెళ్లారు. కెనడా వేదికగా జరుగుతున్న జీ7 వేదికను వీడి అమెరికాకు తిరుగు ప్రయాణం కావడంతో.. సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. టెహ్రాన్ గగనతలాన్ని పూర్తిగా అధీనంలోకి తీసుకొన్నామని ఇజ్రాయెల్ ప్రకటించిన వేళ.. ఈ పరిణామాలు చోటుచేసుకొన్నాయి. -మిగతా 2 లో

# ఫోన్ ట్యాపింగ్ కేసులో సంచలన విషయాలు

(మొదటి పేజీ తరువాయి)

విచారించేందుకు సిట్ ప్రణాళికలు రూపొందించింది. ఇప్పటికే 600 మంది ఫోన్ ట్యాపింగ్ బాధితుల జాబితాను అధికారులు సిద్ధం చేశారు. ఫోన్ ట్యాపింగ్‌తో వారు ఇబ్బందులకు గురైన తీరును వివరించి.. దానిపై ప్రభాకర్‌రావు ఏం చెబుతారనే విషయాన్ని నమోదు చేయనున్నట్లు సమాచారం. ఈ క్రమంలో తెలంగాణ ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. సాధారణ ఎన్నికల సమయంలో నవంబర్ 15న పెద్ద ఎత్తున ట్యాపింగ్ జరిగినట్లు పోలీసులు గుర్తించారు. నవంబర్ 15న 600 మంది ఫోన్లను ప్రభాకర్ రావు టీమ్ ట్యాప్ చేసినట్లు గుర్తించారు. సాధారణ ఎన్నికల సమయంలో ప్రణీత అండ్ టీమ్ పెద్ద ఎత్తున ట్యాపింగ్‌కు పాల్పడినట్లు బయటపడింది. ఒకే రోజు 600 ఫోన్‌లను ప్రభాకర్ రావు ట్యాప్ చేశారు. మావోయిస్టుల పేరు చెప్పి ట్యాపింగ్‌కు పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు. మావోయిస్టులకు సహకారం అందిస్తున్నారని మావోయిస్టుల సానుభూతిపరుల పేర్లతో ట్యాపింగ్ చేసినట్లు గుర్తించారు. రివ్యూ కమిటీకి మావోయిస్టుల పేర్ల మీద నెంబర్లను ప్రభాకర్ రావు ఇచ్చినట్లు తేలింది. సాధారణ ఎన్నికల్లో మావోయిస్టులు యాక్టివ్ అయ్యారని కమిటీకి ప్రభాకర్ రావు చెప్పినట్లు సమాచారం. మావోయిస్టుల పేరుతో అధికార, ప్రతిపక్ష, వ్యాపార రంగానికి చెందిన వారితో పాటు జర్నలిస్టుల ఫోన్లను కూడా ట్యాప్ చేశారు. ప్రతిపక్ష కాంగ్రెస్ ముఖ్య నాయకులతో పాటు కీలక నాయకుల ఫోన్లు కూడా ట్యాప్ అయ్యాయి. రేవంత్ రెడ్డి, ఈటెల రాజేందర్, అరవింద్ , రఘునందన్ రావు ఫోన్‌లను ట్యాప్ చేసినట్లు గుర్తించారు. అప్పటి బీఆర్ఎస్ అధికారపక్ష నాయకులు, ఎమ్మెల్యేల ఫోన్లు కూడా ట్యాపింగ్ చేశారు. ట్యాపింగ్ కోసం ప్రభాకర్ రావు ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసుకున్నారు. శ్రవణ్ రావు ద్వారా సమాచారం తెప్పించుకొని ప్రణీతరావుకు ప్రభాకర్ రావు ఇచ్చేవారని తేలింది. ట్యాపింగ్ ద్వారా వచ్చిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు భుజంగరావుకు ప్రణీత్ ఇచ్చారని... భుజంగరావు నేరుగా బీఆర్ఎస్ నేతలకు ఫోన్ చేసి స్థితిగతులను ఎప్పటికప్పుడు వివరించినట్లు పోలీసులు గుర్తించారు. ప్రతిపక్ష నాయకుల వైపు ఎవరైనా వెళ్తుంటే వెంటనే అధికారపక్ష నేతలకు ఫోన్ చేసి సమాచారం ఇచ్చారు భుజంగరావు. ప్రతిపక్ష పార్టీలకు ఆర్థిక సాయం చేస్తున్న వారిపై నిఘా పెట్టి పోలీసులతో దాడులు చేయించారు. వ్యాపారవేత్తలపై దాడుల కోసం టాస్క్ ఫోర్స్ ఓఎస్‌డీ రాధా కిషన్ రావును ప్రభాకర్ రావు ఉపయోగించుకున్నట్లు సమాచారం. డబ్బులు ఎవరైనా తీసుకువెళ్తుంటే వెంటనే ట్యాప్ చేసి మరీ అధికారులు పట్టుకున్నట్లు పోలీసులు గుర్తించారు.

# రాష్ట్ర అభివృద్ధి చూసి ఓర్వలేకపోతున్న బీఆర్ఎస్

(మొదటి పేజీ తరువాయి)

స్థితిగతుల్లో మార్పు జరగలేదు అన్నారు.ఇది గమనించిన తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్నికి అధికారంలోకి తీసుకొచ్చారని వెల్లడించారు. భూపాలపల్లి జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి శ్రీధర్ బాబుతో కలసి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గత ప్రభుత్వం హయాంలో రైతులు వాడిన విద్యుత్ కు పెద్ద ఎత్తున బకాయిలు పెట్టిన వాటిని కూడా ఈ ప్రభుత్వం చెల్లించి.. ఉచిత కరెంటు ఇస్తున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా రైతులకు రైతు భరోసా డబ్బులు పడుతున్నాయి.. 9 రోజుల్లోనే రాష్ట్రంలో ఉన్న అర్హులైన రైతులందరికీ రైతు భరోసా డబ్బులు పడతాయని తేల్చి చెప్పారు. ఏడాదికి 70 వేల కోట్ల రూపాయలను రైతుల కోసం ఖర్చుపెట్టింది ఒక్క తెలంగాణ ప్రభుత్వమే.. ఐదేళ్లలో మూడు లక్షల 50 వేల కోట్లు రైతుల కోసం ఖర్చు చెప్పబోతున్నాం.. ఇంత పెద్ద మొత్తంలో రైతుల కోసం ఖర్చుపెట్టిన ప్రభుత్వం దేశంలో ఏక్కడ లేదు.. రూ. 500 కోట్లతో రాష్ట్ర వ్యాప్తంగా రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్నాం.. రాష్ట్రంలో పారిశ్రామికంగా, సంక్షేమ పరంగా, వ్యవసాయ లాంటి అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామని భట్టి విక్రమార్క చెప్పుకొచ్చారు. రూ. 38 వేల కోట్ల నిర్మించాల్సిన కాళేశ్వరం ప్రాజెక్టు లక్ష కోట్లకు పెంచి.. అందిన కాడికి దోచుకున్నారు.. ఆ ప్రాజెక్టు ఇప్పుడు పనికి రాకుండా పోయింది అని భట్టి పేర్కొన్నారు. సమస్యలు ఉన్నవారు రాజధాని వరకు రాలేరని, ప్రజల సమస్యలను స్థానికంగా పరిష్కరించే వాళ్లు ఉండటం గొప్ప విషయమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే కరెంటు ఉండదని గత పాలకులు దుష్ప్రచారం చేశారు. ఈ ఏడాది మార్చిలో గరిష్ఠంగా 17,162 మెగావాట్ల విద్యుత్ డిమాండ్ ఏర్పడింది. ఎంత డిమాండ్ ఉన్నప్పటికీ అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేశాం అన్నారు. నిరంతరాయ విద్యుత్ సరఫరాకు కృషి చేసిన అధికారులు, సిబ్బందికి ధన్యవాదాలు. 29 లక్షల పంపుసెట్లకు ఉచిత విద్యుత్ అందిస్తున్నాం.సాగుకు ఉచిత విద్యుత్ కోసం రూ.11,500 కోట్లు కేటాయించాం. పేదల ఇళ్లకు గృహజ్యోతి కింద 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. గృహజ్యోతి, ప్రభుత్వ విద్యాసంస్థలకు ఉచిత విద్యుత్ కోసం ఏటా రూ.13వేల కోట్లకు పైగా ఖర్చు చేస్తున్నాం. 1 కోటి 49లక్షల 35వేల మంది రైతుల ఖాతాల్లో రైతు భరోసా వేస్తున్నాం'అని భట్టి తెలిపారు. భూపాలపల్లిలో పలు అభివృద్ధి కార్యాక్రమాల్లో మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడుతూ.. జిల్లాలోని గోరికొత్త పల్లి మండలం చెన్నాపూర్ లో కోటి 40 లక్షలతో సబ్ స్టేషన్ ప్రారంభం చేసుకున్నామన్నారు. విద్యుత్ కు అంతరాయం కలగకుండా రూ.8 కోట్ల వ్యయంతో 33/11 కేవీతో మంజూరు నగర్, ధర్మారావు పేట, నవాబుపేటలలో విద్యుత్ ఉప కేంద్రాల నిర్మాణానికి శంకుస్థాపన చేసుకున్నామని వెల్లడించారు. అలాగే, దీర్ఘకాలికంగా సమస్య లేకుండా ప్రణాళికలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే కరెంట్ ఉండదన్నారు, అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అంతరాయం కలగకుండా 24 గంటల ఉచిత విద్యుత్ ఇస్తున్నాం.. 6 హామీలలో భాగంగా రాష్ట్రంలో 50 లక్షల మందికి 200 యూనిట్ల విద్యుత్ ఉచితంగా ఇస్తున్నామని తేల్చి చెప్పారు. జిల్లాలో 47 వేల కుటుంబాలకు 200 యూనిట్ల విద్యుత్ ఇస్తున్నాం.. 46 వేల వ్యవసాయ కుటుంబాలకు విద్యుత్ కనెక్షన్లకు ఉచిత కరెంటు ఇస్తున్నామని మంత్రి శ్రీధర్ బాబు వెల్లడించారు. ఇక, సౌర శక్తి ద్వారా సోలార్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు మహిళా సంఘాలకు ఇవ్వడానికి సీఎం, డిప్యూటీ సీఎంతో కలిసి ప్రణాళికలు రచిస్తున్నామని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. పాఠశాలకు ఉచిత కరెంట్ ఇవ్వడానికి ప్రయత్నం చేస్తున్నాం.. రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బంది ఉన్నప్పటికీ, 7 లక్షల కోట్ల అప్పు ఉన్న రాష్ట్రాన్ని సంక్షేమ పథంలో తీసుకెళ్తున్నామన్నారు. బీఆర్ఎస్ వాళ్ళు ఉచిత బస్ ప్రయాణం ఎందుకు ఇస్తున్నారు అని విమర్శిస్తున్నారు.. ఎందుకు ఇస్తున్నామో మహిళలను అడగండి అని సూచించారు. ఇక, గోదావరి నదీ జలాల కొరకు మేడిగడ్డ, సుందిల్ల, అన్నారం ప్రాజెక్టులను నిర్మించామని గొప్పలు చెప్పే వాళ్ళు ఈ ప్రాంతానికి ఒక చుక్క నీరు ఇవ్వకుండా తరలించుకెళ్లారని మండిపడ్డారు. గోదావరి నది జలాలకు సంబంధించి ఎగువన ఉన్న మహారాష్ట్ర, దిగువన ఉన్న ఆంధ్ర వాళ్ళు తెలంగాణ రాష్టానికి నీరు ఇచ్చిన తర్వాతే మీరు తీసుకెళ్లాలని పేర్కొన్నారు. ట్రిబ్యునల్ ముందు మా రాష్ట్రానికి నీరు ఇచ్చిన తర్వాతే పక్కా రాష్ట్రాలకు నీటిని తరలించాలని అప్పుడే చెప్పామని శ్రీధర్ బాబు చెప్పుకొచ్చారు. అలాగే, మా ప్రభుత్వం వచ్చిన తర్వాత సన్న బియ్యం ఇస్తామని చెప్పాం.. ఇస్తున్నామని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటాం.. కొంచం సమయం పట్టొచ్చు కానీ చేసి చూపిస్తాం.. ఇక, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడతాం.. అభివృద్ధి చేసి చూపిస్తామని వెల్లడించారు. కొత్త జిల్లాలో కొత్త మండలాలకు విద్యుత్ ఏఈ కార్యాలయాలు మంజూరు చేశారు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకి నా కృతజ్ఞతలు.. దీంతో పాటు ఇల్లు లేని నిరుపేదలకే ఇవ్వాలని కలెక్టర్ లకు చెప్పాం.. ఇందిరమ్మ ఇండ్లు ఎక్కువగా అవసరం ఉన్న కూడా కలెక్టర్ చూసి కేటాయిస్తుంది.. వచ్చే విడతలో తప్పకుండా ఇల్లు లేని పేదల అందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందజేస్తామని దుద్దిళ్ళ శ్రీధర్ బాబు చెప్పారు.

## వందలాది కాంగ్రెస్ నేతల ఫోన్లు ట్యాప్

(మొదటి పేజీ తరువాయి)

ఫోన్ ట్యాపింగే కారణమన్నారు. ఎలాంటి అధికార హోదా లేని వ్యక్తికి అధికారాన్ని కట్టబట్టి తమ ఫోన్‌లను టాప్ చేయించారని ఆరోపించారు. నక్సలైట్ల సానుభూతిపరుల పేరుతో తమ ఫోన్లు టాప్ జరిగాయన్నారు. ఈనాడు కేటీఆర్ తాము నీతివంతులం, నిజాయితీపరులమని అంటున్నారని.. ఆయన సిగ్గుతో తలవంచుకోవాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫోన్ ట్యాపింగ్ దుర్మార్గపు చర్య అని అన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వంలో కాంగ్రెస్ నాయకుల ఫోన్లు ట్యాపింగ్ జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన వందలాది మంది నాయకుల ఫోన్లను చట్టానికి వ్యతిరేకంగా ట్యాప్ చేశారని మండిపడ్డారు. రాజకీయ నేతల ఫోన్లు ట్యాపింగ్ చేయడం హేయమైన చర్య అని విమర్శించారు. ఆనాటి సీఎం, కేటీఆర్‌లు సిగ్గుతో తలవంచుకోవాలని వ్యాఖ్యలు చేశారు. ఏ రాజకీయ నేత, పార్టీ ఉండకూడదని.. తామే శాశ్వతంగా అధికారంలో ఉండాలనే దుర్బుద్ధితో ఫోన్ ట్యాపింగ్‌కు తెరలేపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ మూమెంట్స్ అన్ని కూడా ట్రాక్ చేశారని మండిపడ్డారు. 2022 నుంచి కాంగ్రెస్ నాయకుల ఫోన్ ట్యాపింగ్ జరిగిందన్నారు. 650 మంది కాంగ్రెస్ నాయకుల ఫోన్లు ట్యాపింగ్ జరిగిందని తెలిపారు. మ ఫోన్లను ట్యాప్ చేసి రాజకీయ లబ్ధి పొందాలని చూశారని ఆరోపించారు. నిజాయితీ గల సిట్ అధికారులు ఈ వ్యవహారంపై దర్యాప్తు చేస్తున్నారన్నారు. భవిష్యత్‌లో మరే ప్రభుత్వం కూడా ఇలాంటి దుశ్చర్యకు పాల్పడకుండా ఉండాలంటే ఈ కేసులో నిందితులకు శిక్ష పడాల్సిందే అని డిమాండ్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో ఎవ్వరినీ ఉపేక్షించవద్దన్నారు. విచారణను సజావుగా జరిపి ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడిన వారికి శిక్ష పడేలా చూడాలని ప్రభుత్వానికి వినతి చేశారు. దేశ చరిత్రలో ఇంత మంది ఫోన్లు ట్యాప్ చేయడం ఇదే ప్రథమమన్నారు. హైకోర్టు, సుప్రీం కోర్టు ఈ కేసును తీవ్రంగా పరిగణించి నిందితులను శిక్షించాలని కోరారు. ఆనాటి నేతలు వారి అవసరాల కోసం రాజకీయ నాయకులు, జడ్జిలు, విలేకర్లలతో పాటు వారి హయాంలో పని చేసిన అధికారుల ఫోన్లను కూడా ట్యాప్ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం వారి అవసరాలకు అనుగుణంగా ఫోన్ ట్యాపింగ్‌ను వాడుకుందని ఆరోపించారు. 2023 ఎన్నికల్లో ఓడిపోతామని తెలిసి హార్డ్ డిస్క్‌లను ప్రభాకర్ రావు ధ్వంసం చేయించారన్నారు. ప్రభాకర్ రావు, అప్పటి చీఫ్ సెక్రటరీ కలిసి హార్డ్ డిస్క్‌లు ధ్వంసం చేశారని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో కలెక్టర్ కు సర్జరీ

(మొదటి పేజీ తరువాయి)



ఆమె ఈ ధైర్యవంతమైన నిర్ణయాన్ని సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా అభినందించారు. ప్రజా వైద్యంపై విశ్వాసం కలిగించేలా కలెక్టర్ వ్యవహరించిన తీరు ఆదర్శంగా నిలుస్తుందన్నారు. తీవ్ర తలనొప్పి, సైనస్ సమస్యలతో బాధపడుతున్న కలెక్టర్ ఆదివారం ప్రభుత్వ ఆసుపత్రిలో చేరారు. వైద్యులు నిర్వహించిన స్కానింగ్‌లో ఎముక పెరుగుదల (నాసల్ బోన్ గ్రోత్) తేలడంతో, అదేరోజు ఎండోస్కోపిక్ నాసల్ సర్జరీ, సెప్టోప్లాస్టీ శస్త్రచికిత్సలు విజయవంతంగా నిర్వహించారు. ఈఎన్టీ సర్జన్ల బృందం అత్యుత్తమ సేవలు అందించింది. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి 'ఎక్స్' వేదికగా స్పందిస్తూ "ప్రభుత్వ ఆసుపత్రుల్లోనూ నాణ్యమైన వైద్యం అందుతోందన్న నమ్మకాన్ని కలిగించిన కలెక్టర్ పమేలా సత్పతికి అభినందనలు. ఆమె ఉదాహరణ ప్రజా వైద్య వ్యవస్థపై విశ్వాసాన్ని పెంచేలా మార్గదర్శకంగా నిలుస్తుంది" అని పేర్కొన్నారు. ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ కూడా కలెక్టర్ వైఖరిని హర్షిస్తూ స్పందించారు. గతంలోనూ ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీల అభివృద్ధిలో కలెక్టర్ పమేలా నిరంతరం చొరవచూపిన విషయం విదితమే. ఈ ఘటన ప్రభుత్వ వైద్య వ్యవస్థపై ప్రజల్లో ఉన్న అనుమానాలను తొలగిస్తూ, ప్రజాస్వామ్యంలో సమానత్వానికి నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తోంది. సాధారణుల నుంచి సీనియర్ అధికారులు వరకు ఒకే విధంగా ప్రభుత్వ సేవలను వినియోగించాలి అన్న సందేశాన్ని కలెక్టర్ ప్రమేలా తన చర్య ద్వారా సమాజానికి చాటిచెప్పారు.

## గోదావరి-బనకచర్ల పై కీలక నిర్ణయం

(మొదటి పేజీ తరువాయి)

హాజరవుతారని, రాష్ట్రానికి చెందిన కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌ను గౌరవ అతిథులుగా ఆహ్వానించినట్లు చెప్పారు. కాంగ్రెస్‌తోపాటు భాజపా, భారాస, మజ్లిస్ పార్టీలకు చెందిన లోక్‌సభ, రాజ్యసభ ఎంపీలకు లేఖలు రాయడంతోపాటు స్వయంగా ఫోన్ చేసిన ఆహ్వానించామని తెలిపారు. 'ట్రైబ్యునల్, చట్టాలకు విరుద్ధంగా ఏపీ ప్రభుత్వం చేపట్టిన గోదావరి- బనకచర్ల ప్రాజెక్టుపై కేంద్ర ప్రభుత్వానికి అభ్యంతరాలు తెలిపాం. సీఎం రేవంత్‌రెడ్డి, నేను లేఖలు రాశాం. జల శక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌ను కూడా కలిశాం. ఏపీ ప్రతిపాదిస్తున్న ఈ ప్రాజెక్టు తెలంగాణ ప్రజల నీటి హక్కులపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. ప్రస్తుతం కేంద్ర జల సంఘం వద్ద ఉన్న గోదావరి-బనకచర్ల ప్రీఫీజిబిలిటీ నివేదికను తిరస్కరించాలని కోరాం. ఈ అంశాలను దృష్టిలో ఉంచుకొని తదుపరి కార్యాచరణ తీసుకోవడానికి గురువారం ఎంపీలతో సమావేశమై అందరి అభిప్రాయాలు తీసుకోవాలని నిర్ణయించాం'అని ఉత్తమ్ తెలిపారు.

## 42శాతం బీసీ రిజర్వేషన్లు సాధిస్తాం

(మొదటి పేజీ తరువాయి)

కామారెడ్డి డిక్లరేషన్ రాజ్యాంగ బద్దంగా 42శాతం రిజర్వేషన్ల సాధన కోసం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కల్వకుంట్ల కవిత హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఇది రాజకీయ వేదిక కాదు.. మానవ హక్కుల వేదిక అని చెప్పారు. విద్యకు, ఉద్యోగాలకు, రాజకీయాలకు వేర్వేరుగా రేవంత్ ప్రభుత్వం రిజర్వేషన్ బిల్లులు పెట్టాలని ఎమ్మెల్సీ కవిత కోరారు. ఢిల్లీకి బీసీ రిజర్వేషన్ బిల్లు పంపామని తమకు ఏం సంబంధం లేదనేలా కాంగ్రెస్ నేతలు అనడం సరికాదని చెప్పారు. బీజేపీ ఎంపీ రఘునందన్ రావు ఒక్కరోజైనా బీసీ బిల్లు గురించి ప్రధానమంత్రి నరేంద్రమోదీతో మాట్లాడారా అని ప్రశ్నించారు. బీసీ బిల్లు వస్తే ఉద్యోగాలు, రాజకీయ అవకాశాలు, నిధులు వస్తాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కులగణనలో చిత్తశుద్ధి లేదని తెలిపారు ఎమ్మెల్సీ కవిత. బీసీ బిల్లు సాధనకు కేంద్రప్రభుత్వంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తేవాలని ఎమ్మెల్సీ కవిత కోరారు. బీసీ బిల్లు ఆమోదం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకు రావడానికి జులై 17వ తేదీన రైల్‌రోకో చేపడతామని ప్రకటించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌ల అంశం తేలకుండా కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు పెడతామనడం సరికాదని అన్నారు. బీసీలకు రిజర్వేషన్‌లు ఇవ్వకుండా ఎన్నికలు నిర్వహిస్తే ఆపుతామని చెప్పారు. అందరూ ఏకతాటిపైకి వచ్చి పోరాడితే బీసీ బిడ్డల కాళ్ల వద్దకు పదవులు వస్తాయని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు. ఇదిలావుంటే కవిత పర్యటనకు మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి, ఎమ్మెల్యే సునీతా మహేందర్ రెడ్డిలు దూరంగా ఉన్నారు.

## యోగాతో ప్రపంచ ఐక్యతా స్ఫూర్తి

(మొదటి పేజీ తరువాయి)

పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ ఏడాది అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని మరింత వైభవంగా నిర్వహించుకోబోతున్నాం. గత పదేళ్లుగా యోగా కేవలం భారతదేశంలోనే కాదు.. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రజలందరికీ చేరువై వారి జీవితాల్లో సానుకూల ప్రభావం చూపుతోంది. అది మనందరికీ గర్వకారణం. ఈ ఏడాది విశాఖపట్నం కేంద్రంగా జూన్ 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని 'యోగా.. ఒక భూమి.. ఒక ఆరోగ్యం..' అనే థీమ్‌తో జరుపుకోబోతున్నాం' అని ప్రధాని పేర్కొన్నారు.

## భాషల ఆధారంగా దేశాన్ని విభజించలేం

(మొదటి పేజీ తరువాయి)

భాషా వివాదం నుంచి బయటపడాలని ఆయన ప్రజల్ని కోరారు. జాతీయ విద్యా విధానం 2020ని కచ్చితంగా అమలు చేయాలని ఆయన అభిప్రాయపడ్డారు. ఆ విధానం విద్యా వ్యవస్థలో గేమ్‌ఛేంజర్‌గా మారుతుందన్నారు. పాండిచ్చేరి వర్సిటీలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. కొందరు భాషలను వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. గత దశాబ్ధంలో అద్భుతమైన ప్రగతి జరిగిందని, దీని వల్ల భారత్ ఆకాంక్షల దేశంగా మారిందని ఆయన అన్నారు. భాషల ఆధారంగా ఎలా విభజిస్తారని ఆయన ప్రశ్నించారు. భాషల అంశంలో ఏ దేశం కూడా భారత్ అంత సంపన్నంగా లేవన్నారు. సంస్కృత భాషకు విశ్వవ్యాప్తంగా ప్రాముఖ్యత ఉందని, తమిళం, తెలుగు, కన్నడ, మలయాళం, ఒడియా, మరాఠీ, పాలీ, ప్రాకృతి, బెంగాలీ, అస్సామీతో పాటు 11 క్లాసికల్ బాషలు ఉన్నట్లు చెప్పారు.పార్లమెంట్‌లో 22 భాషల్లో చర్చలు చేపట్టేందుకు సభ్యులకు అవకాశం ఉందన్నారు. మన భాషలు సమగ్రతకు నిదర్శనమని, ఐకమత్యం కోసం సనాతనం అదే బోధిస్తుందని ధన్‌ఖర్ తెలిపారు. ఆత్మ పరిశోధన చేసుకోవాలని, దానికి తగినట్లు వృద్ధి కావాలన్నారు. మన లక్ష్యాలను తెలుసుకుని, భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని, భాషా వివాదం నుంచి బయటపడాలని అన్నారు. ఎన్ఈపీ పాలసీని అమలు చేయాలని రాష్ట్రాలను కోరారు. మన అబ్బాయిలు, అమ్మాయిలు ఆ లబ్ధిని పొందాలన్నారు. రాజకీయ నాయకులు ఎన్ఈపీ పాలసీకి భంగం కలిగించవద్దు అన్నారు.

## జి7 సదస్సును విడిన ట్రంప్

(మొదటి పేజీ తరువాయి)

ఆ నగరవాసులు నివాసాలు ఖాళీ చేసి వెళ్లిపోవాలని ట్రంప్ స్వయంగా హెచ్చరికలు జారీ చేయడం దీనికి ఆజ్యం పోసినట్లైంది. ట్రంప్ హడావుడిగా సిట్యుయేషన్ రూమ్‌ను సిద్ధం చేయించి.. వాషింగ్టన్‌కు తిరిగిరావడంతో.. అమెరికా కూడా ఇరాన్ అణుకేంద్రాలను ధ్వంసం చేయడంలో ఇజ్రాయెల్‌తో చేతులు కలపనుందనే ప్రచారం జోరందుకుంది. ఇందుకోసం దాదాపు 20 అడుగుల పొడవుండే జీబీయూ-57 అనే భారీ బంకర్ బస్టర్ బాంబును వాడాల్సి ఉంటుంది. ఇది సుమారు 13,600 కిలోల బరువు ఉంటుంది. దీనిని కేవలం అమెరికాకు తురుపు ముక్క అయిన బి-2 స్పిరిట్ బాంబర్లు మాత్రమే ప్రయోగించగలవు. కొన్ని నెలల క్రితమే ఈ రకానికి చెందిన దాదాపు 5 యుద్ధ విమానాలను పశ్చిమాసియా సమీపంలోని డియాగో గార్సియా బేస్‌కు చేర్చింది. దీనికితోడు రీఫ్యూయలింగ్ ట్యాంకర్లు, ఇతర యుద్ధ విమానాలు, ఆయుధాలను అమెరికా పశ్చిమాసియాకు తరలిస్తోంది. అమెరికా విమాన వాహక నౌక యూఎస్ఎస్ నిమిట్జ్ కూడా ఇప్పటికే ఈ దిశగా బయల్దేరింది. ఓ పోర్టు విజిట్‌ను కూడా రద్దు చేసుకొని ఇది పశ్చిమాసియాకు ప్రయాణం కట్టడం గమనార్హం. దీంతోపాటు డెస్ట్రాయర్లు ఇతర సహాయక నౌకలు కూడా వస్తున్నాయి. బ్రిటన్ కూడా తన ÷టైర్‌జెట్లను మోహరిస్తోంది. అమెరికా కూడా ఇజ్రాయెల్‌తో కలిసి యుద్ధం చేస్తుందన్న ప్రచారంపై ప్రముఖ వ్యాఖ్యాత టకర్ కార్ల్‌సన్ ట్రంప్‌ను విమర్శించారు.

## 2025 జూన్ 18, బుధవారం తెలుగు పంచాంగం




మాసం -పక్షం
మాసం: జ్యేష్ఠమాసం (అమాంత)
పక్షం: కృష్ణపక్షం
తిథి
నవమి: జూన్ 17, రాత్రి 1:46 నుండి జూన్ 18, రాత్రి 2:46 వరకు
దశమి: జూన్ 18, రాత్రి 2:46 నుండి జూన్ 19, రాత్రి 3:32 వరకు
నక్షత్రం
జ్యేష్ఠ: జూన్ 18, సాయంత్రం 5:38 వరకు
మూల: జూన్ 18, సాయంత్రం 5:38 నుండి జూన్ 19, సాయంత్రం 7:13 వరకు
సూర్యోదయం - సూర్యాస్తమయం
సూర్యోదయం: ఉదయం 5:47
సూర్యాస్తమయం: సాయంత్రం 6:49
చంద్రోదయం - చంద్రాస్తమయం
చంద్రోదయం: రాత్రి 4:38
చంద్రాస్తమయం: రాత్రి 6:08 (జూన్ 19)
శుభ సమయాలు
బ్రహ్మ ముహూర్తం: 4:09 AM - 4:57AM
అభిజిత్ ముహూర్తం: 11:52 AM - 12:44PM
అమృతకాలం: మధ్యాహ్నం 12:15 - 2:02
అశుభ సమయాలు
రాహుకాలం: 12:22PM - 1:59 PM
యమగండం: 7:25 AM - 9:03 AM
గులికకాలం: 10:42 AM - 12:21 PM
దుర్ముహూర్తం: ఉదయం 11:06 - 11:59; సాయంత్రం 3:51 - 4:43
వర్జ్యం: మధ్యాహ్నం 12:15 - 2:02

# జులై 9 సమ్మెకు శాతవాహన యూనివర్సిటీ కార్మికులు సిద్ధం



**కరీంనగర్, జూన్ 17(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
శాతవాహన యూనివర్సిటీ కమిటీ సమావేశంలో సిఐటియు జిల్లా కార్యదర్శి ఎడ్ల రమేష్ పాల్గొని జులై 9న జరగనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె ప్రాధాన్యతను వివరించారు. సమ్మె బుక్ లెట్స్ ఆవిష్కరించారు. 29 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్స్ తీసుకురావడం భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(1), 21, 24, 39(డి)కి విరుద్ధం అని పేర్కొన్నారు. కార్మిక సంఘాల ఏర్పాటు కష్టతరం,సమ్మె హక్కు కోల్పోవడం,ఉద్యోగ భద్రత, ఉపాధి భద్రత తగ్గిపోవడం వంటి సమస్యలు తలెత్తనున్నాయని తెలిపారు. 2025 మే 20న జరగాల్సిన సమ్మె,పహాల్గం ఉగ్రదాడి కారణంగా 2025 జూలై 9కి మార్పు చేసినట్లు వివరించారు. శాతవాహన యూనివర్సిటీ ఎంప్లాయిస్ & వర్కర్స్ సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు ముల్కల దేవేందర్, ప్రధాన కార్యదర్శి అంజయ్య, కోశాధికారి రాజు రజిత, ఉపాధ్యక్షులు రాజమల్లు, కనుకయ్య, దాసు, దినేశ్, పులి శ్రీనివాస్, సహాయ కార్యదర్శి డయమని, సభ్యులు పరుశురాం, రాజేందర్, శంకరయ్య, సందీప్, మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం

## - పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపు



**లింగాల, జూన్ 17(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**



లింగాల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం జరిగింది. అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు శ్రీనివాసరావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. స్థానిక ఎన్నికల్లో గెలుపు కోసం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్యకర్తలు పార్టీ వెన్నెముక లాంటివారని, సమన్వయంతో పనిచేస్తూ కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం కృషి చేయాలని కోరారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా నిలిచి సంక్షేమ పథకాల ఫలాలు అట్టడుగు వర్గాలకు చేరేలా చూడాలని, కాంగ్రెస్ ప్రజా పాలనలో అమలవుతున్న అభివృద్ధి పథకాలను విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. కార్యకర్తల కుటుంబ సమావేశంలో ప్రతి గ్రామం నుంచి కార్యకర్తలు, నాయకులు పాల్గొని విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కొత్త నాగేశ్వరరావు, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చెంచేటి శివ, మాజీ వైస్ ఎంపీపీ నారాయణ గౌడ్, మండల మహిళా అధ్యక్షురాలు ఇందిరమ్మ, అచ్చంపేట మార్కెటింగ్ డైరెక్టర్ ముక్తార్, శ్రీ ఉమామహేశ్వర దేవస్థానం కమిటీ సభ్యుడు జనార్ధన్, ఇతర గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు స్టేషనరీ పంపిణీ



**కరీంనగర్,జూన్17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ మరియు భగత్ నగర్ ఆర్యవైశ్య అభ్యుదయ సంఘం ఆధ్వర్యంలో స్థానిక కట్ట రాంపూర్ లో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు నోట్ బుక్స్ పెన్నులు మరియు స్టేషనరీ ఇవ్వడం జరిగింది. విద్యార్థుల చదువుల విషయంలో ఇంకా ఏమైనా సేవ చేయడానికి, పాఠశాలకు సంబంధించిన సౌకర్యాల విషయంలో ఇవ్వడానికి ఎప్పుడైనా సిద్ధంగా ఉంటామని అభ్యుదయ సంఘం అధ్యక్షులు కొల్లూరి హరిప్రసాద్ తెలియజేసినారు ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు ఆర్.సి పాత రాధా కిషన్, క్లబ్ జోన్ చైర్ పర్సన్. బొడ్ల శ్రవణ్ లతో తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**మనోహరాబాద్, జూన్ 17(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలోని పర్కిబండ మరియు తుపాకులపల్లి గ్రామాల్లో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ చేశారు. నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి గారి సాకారంతో మంజూరైన 5 ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్దిదారులకు అందజేసిన స్థానిక బిఆర్ఎస్ నాయకులు మంచ శ్రీరామ్. ఈ కార్యక్రమంలో నాయకులు బొల్లాబోయిన నర్సింలు, గాంతి ఆంజనేయులు, మాంచి రమేష్, కొల్తూరు రాజు, దుర్గా రెడ్డి, కర్రే ఆనంద్, బుచయ్య, అర్జున్, రవీందర్, కృష్ణ, లచయ్య, రమేష్, బిక్షపతి, అశోక్, యెల్లం, ప్రవీణ్, మహేష్, శ్రీశైలం, నాగరాజు, శ్రీకాంత్, నవీన్, రమేష్, వినోద్, స్వామి, ప్రవీణ్ మరియు నాయకులు పాల్గొన్నారు.

# ఇంకా కనిపించని సిటీ కేబుల్ శివ ఆచూకీ

## - కేశంపేట పోలీస్ స్టేషన్లో తల్లి మామిడి అనసూయ ఫిర్యాదు
## - కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్న పోలీసులు



**కేశపేట, జూన్ 17(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కేశపేట మండలం కొత్తపేట గ్రామానికి చెందిన మామిడి శివ అలియాస్ సిటీ కేబుల్ శివ ఆచూకీ కనిపించకపోవడంతో ఆయన తల్లి మామిడి అనసూయ పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేశారు. మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్లో లిఖితపూర్వక ఫిర్యాదు చేశారు. తన కుమారుడు శివ ఈనెల 12వ తేదీ సాయంత్రం ఇంటి నుండి ఎవరికీ చెప్పకుండా వెళ్ళిపోయాడని అప్పటినుండి అతని ఫోన్ స్విచ్ ఆఫ్ వస్తుందని ఫిర్యాదులో పేర్కొన్నారు. శివ ఇంటి నుండి వెళ్లేటప్పుడు బ్లాక్ పాయింట్ తెల్ల షర్టు వేసుకున్నట్లు ఆనవాళ్లు తెలిపారు. వయసు 32 ఎత్తు 5.6 అడుగులు ఉంటాడని పేర్కొన్నారు. ఆర్థిక ఇబ్బందులు తదితర సమస్యలతో ఇంటి నుండి వెళ్లిపోయినట్లు ఫిర్యాదులో తల్లి పేర్కొన్నారు. ఫిర్యాదు స్వీకరించిన స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు..

# హాకీలో ఆలేరు క్రీడాకారుల సత్తా..

## కలెక్టర్ అభినందనలు



**యాదాద్రి,జూన్ 17 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**
ఆదిలాబాద్‌లో జరిగిన తొమ్మిదవ సబ్ జూనియర్ పురుషుల హాకీ ఛాంపియన్ షిప్ పోటీలో ఉమ్మడి నల్లగొండ జిల్లా జట్టు తృతీయ స్థానాన్ని కైవసం చేసుకుంది. జట్టులో ఆలేరుకు చెందిన గడ్డం సందీప్, బీరు సాయి గణేశ్, రాజబోయిన మణికంఠ, శనిగరం పార్థసారధి, కె.వెంకటేశ్ ఉత్తమ ప్రతిభ చూపి జట్టు విజయంలో సత్తా చాటారు. వీరంతా ఆలేరు ఖేలో ఇండియా హాకీ సెంటర్‌లో కోచ్ రావుల మురళి వద్ద శిక్షణ పొందారు. ఈ సందర్భంగా జిల్లా క్రీడల అధికారి ధనుంజయ ఆధ్వర్యంలో తృతీయ బహుమతి సాధించినటువంటి క్రీడాకారులను అలాగే కోచ్ రావుల మురళిని మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ హనుమంతరావు అభినందించారు.

# షాద్ నగర్ శ్రీ విష్ణు సహస్రనామ పారాయణ మండలికి 215 గజాల ప్లాటు దానం



**షాద్ నగర్, జూన్ 17(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
షాద్ నగర్‌లోని శ్రీ విష్ణు సహస్రనామ పారాయణ మండలికి భవిష్యత్తులో భవన నిర్మాణం కోసం 215 చదరపు గజాల ప్లాట్‌ను శ్రీ ఎల్మూర్తి నారాయణ, వరలక్ష్మి దంపతులు మరియు వారి కుమారులు శ్రీనివాస్, శ్రీవాణి, రామకృష్ణ, రాజ్యలక్ష్మి ఉచితంగా దానం చేశారు. ఈ విశేష సత్కార్యాన్ని గుర్తించి పారాయణ మండలి అధ్యక్షుడు స్వరాజ్ బాబు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. "ఇది కేవలం స్థలం దానం కాదు... భక్తికి, సమాజానికి సేవ చేసే ఆలయ నిర్మాణానికి అడుగుజాడ" అని స్వరాజ్ బాబు పేర్కొన్నారు. ఆ భగవంతుడు ఈ దాత కుటుంబానికి ఆయురారోగ్యాలు, సౌఖ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షిస్తూ, ఇంకా అనేక మంది భక్తులు ఈ పుణ్య కార్యానికి ముందుకు రావాలని కోరారు.

# దేవరకొండలో అంగన్వాడి కేంద్రాల్లో "అమ్మ మాట

## – అంగన్వాడి బాట" కార్యక్రమం



**దేవరకొండ, జూన్ 17(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
దేవరకొండ పరిధిలోని శేరిపల్లీ, శేరిపల్లీ తండా అంగన్వాడి కేంద్రాల్లో "అమ్మ మాట – అంగన్వాడి బాట" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ చిట్టెమ్మ మాట్లాడుతూ మూడు నుంచి ఆరు సంవత్సరాల పిల్లలందరినీ అంగన్వాడి కేంద్రాల్లో నమోదు చేయాలని సూచించారు. విద్యతో పాటు నాణ్యమైన పౌష్టికాహారం అందిస్తున్నామని, ప్రైవేట్ స్కూళ్లకు దీటుగా నూతన విద్యా విధానంలో అన్ని ప్రీ స్కూల్ యాక్టివిటీస్ నేర్పిస్తున్నామని వివరించారు. అంగన్వాడి కేంద్రాల్లో నర్సరీ, ఎల్కేజీ, యూకేజీ బుక్స్ కూడా అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. తల్లిదండ్రులు ఈ అంగన్వాడి సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ఈసిసిఈ డే సందర్భంగా తల్లులకు ప్రీస్కూల్ కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు శాంతాబాయి, సునీత, పద్మ మరియు తల్లులు పాల్గొన్నారు.

# కరీంనగర్ కలెక్టర్ కు కేంద్ర హోం మంత్రి ప్రశంస


Bandi Sanjay Kumar · 12h

Karimnagar Collector Smt @PamelaSatpathy garu opting for surgery at a government hospital is truly commendable.

Her choice shows confidence in our public healthcare system. A small step, but a powerful message.

Wishing her a speedy recovery

Collector Karimnagar District

**కరీంనగర్,జూన్ 17(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
కరీంనగర్ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి కి వైద్యులు సైన సైటిస్ సంబంధించిన శస్త్ర చికిత్స విజయ వంతంగా చేసినారు. ఈ సందర్భంగా కేంద్ర హోం సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం చేయించుకోవడం పట్ల అభినందిస్తూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో మంచి వైద్యం అందుతుందని నమ్మకం ప్రజలకు మంచి సందేశం ఇచ్చారని త్వరగా కోలుకోవాలని ఫోన్ ద్వారా తెలియ చేసి ఎక్స్ వేదికగా తెలియ చేసారు.

## పాఠకులకు గమనిక:




మీరు ఎదుర్కొంటున్న సమస్యలను వివరణాత్మకంగా మాకు తెలియజేయండి. ప్రభుత్వ అధికారుల మరియు ప్రజల మధ్య వారధిగా నిలిచి, మా ప్రత్యేక విలేకరుల బృందం సంబంధిత అధికారులను సంప్రదించి, పరిష్కారం కోసం కృషి చేస్తుంది.

నిజం బయటికి తీయడం కోసం , నిజాయితీ కోసం నీలగిరి ఎక్స్‌ప్రెస్! న్యూస్ సంప్రదించండి.

అన్నివేళలా మీతో పాటు ఉంటుంది

ఇమెయిల్: neelagiriexpress@gmail.com

సంప్రదింపు నెంబర్: 9705770909

మీ ప్రతిభావంతమైన భాగస్వామ్యంతో సమాజానికి మంచి మార్పు తీసుకురావడం మా లక్ష్యం.

**మీ గొంతుకకు మేమే వేదిక - నీలగిరి ఎక్స్‌ప్రెస్!**

# లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు 40వ ఘనంగా వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు

-40వ అధ్యక్షుడిగా కె గోవర్ధన్ రెడ్డి తోపాటు నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం
-సేవకు చిరునామా లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు
-డాక్టర్ గవర్నర్ డాక్టర్ జి మహేందర్ కుమార్ రెడ్డి




**కడ్తాల్,జూన్ 17(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు వారి 4వ వ్యవస్థాపక వేడుకలు కడ్తాల మండల పరిధిలోని మైసిగండి ఎమ్ ఆర్ జి గార్డెన్ లో ఘనంగా నిర్వహించారు. 40వ అధ్యక్షునిగా కడ్తాల గ్రామానికి చెందిన కె గోవర్ధన్ రెడ్డి, కార్యదర్శిగా గంప శ్రీను, కోశాధికారిగా జి శ్రీనివాస్ రెడ్డి, పిఆర్వోగా ఎంఏ పాషా, టేమర్ గా చేగూరి వెంకటేష్, టెల్ ట్రీస్టర్ గా మోహన్ రెడ్డి, లయన్స్ క్లబ్ అడ్మినిస్ట్రేటర్ గా వీర బొమ్మ బిక్షపతి, డైరెక్టర్లు గా లయన్ ఎం సునంద, లయన్ ఏం చంద్రశేఖర్, లయన్ బండెల రామచంద్రారెడ్డి, మనోహర్, లయన్ బి వెంకటేష్, బైరి కరుణాకర్ రెడ్డి, జూలూరి రమేష్, లయన్ కండె ఓంకారం, లయన్ కె రామ్ రెడ్డి లను వీరితోపాటు లియో క్లబ్ అధ్యక్షులు కార్యదర్శులను ఇన్స్టాలేషన్ ఆఫీసర్ లుగా లయన్ ఎస్ ఎస్ శ్యామ్ కుమార్ మాజీ గవర్నర్ ప్రమాణస్వీకారం చేయించారు. క్లబ్ లో చేరిన నూతన సభ్యులు లయన్ కాసు శ్రీనివాస్ రెడ్డి, నేతి వినోద్ కుమార్, టి రాజగోపాల్, నేనావత్ పత్యా నాయక్, జల్కం రమేష్, జహంగీర్ అలీ, నేనావత్ శ్రీను లను పాస్ట్ మల్టిపుల్ చైర్మన్ ఎల్ సి ఐ ఎఫ్ ఏరియా లీడర్ సందడి నరేందర్ రెడ్డి, లయన్స్ క్లబ్ నియమ నిబంధనలను వివరించి వారిని క్లబ్ లో చేర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎలెక్ట్ డిస్టిక్ గవర్నర్ జి మహేందర్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ సేవకు చిరునామా లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు అని లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు 320ఎ మల్టిపుల్ లోనే కాకుండా దేశవ్యాప్తంగా ఉన్న క్లబ్ లలో ఒకటి అని ఇది ఓ వైవిధ్యమైన క్లబ్ అని సీనియర్ సభ్యులతో పాటు యువత కూడా ఇందులో చేరడం గమనించదగ్గ విషయమని ఇది అన్ని క్లబ్ లు పాటించాల్సిన అంశమని ఆయన చెప్పారు. ఈ సంవత్సరం దాదాపు రూ. 50 లక్షల విలువైన కార్యక్రమాలను చేసి 15వేల మంది లబ్ది పొందారని చెప్పారు. ఏదో ఒక రికార్డు అని అలాగే మెంబర్షిప్ చేయించడంలో తోడ్పాటు అందించాలని లయన్స్ క్లబ్ ఫౌండేషన్ కు సహాయ సహకారాలు అందించడంలో కూడా క్లబ్ ముందు ఉందని జిల్లా ఎలెక్ట్ గవర్నర్ లయన్ డాక్టర్ జి మహేందర్ కుమార్ రెడ్డి కొనియాడారు. ఈ క్లబ్ ద్వారా బలపరచబడి తాను గవర్నర్ గా ఎన్నిక కాబడినందుకు ప్రతి ఒక్క సభ్యునికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. పి డి జి చెన్న కిషన్ రెడ్డి, పి డి జి రమేష్ బాబు, మాస్టర్ ఆఫ్ షేర్మని డాక్టర్ వి దామోదర్ రెడ్డి, జిల్లా క్యాబినెట్ కాబోయే కార్యదర్శి తాళ్ల అంజయ్య, రీజియన్ చైర్మన్ జనార్ధన్ రెడ్డి, జోన్ చైర్మన్ జూలూరి లింగయ్య, ఇన్స్టాలేషన్ చైర్మన్ ఆయిళ్ల శ్రీనివాస్ గౌడ్, పి ఆర్ కె నాగరాజు, పాండయ్య, లయన్స్ క్లబ్ జిల్లా చైర్మన్ లు లయన్ సభ్యులు ఉప్పల వెంకటేష్ గుప్తా, గంప వెంకటేష్ గుప్తా, భాస్కర్ రెడ్డి, నరసింహ రెడ్డి, ఆనంద్, గూడూరు శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి కళ్యాణోత్సవము



**షాద్ నగర్, జూన్ 17(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
షాద్ నగర్ పట్టణం పరిగి రోడ్ లోని శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి దేవాలయ 22వ వార్షికోత్సవం సందర్భంగా మంగళవారం దేవాలయంలో శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి కళ్యాణోత్సవమును నిర్వహించారు. ఆలయ ధర్మకర్త కట్ట ప్రవీణ్ దంపతులచే ఆలయ అర్చకులు రాఘవేంద్రచారుల బృందం కల్యాణోత్సవాన్ని కన్నుల పండుగ జరిపించారు. ఉదయం దేవాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు వ కళ్యాణ అనంతరం మధ్యాహ్నం 12:30 కు మహా మంగళహారతి తదుపరి తీర్థప్రసాదాలు తదుపరి అన్న ప్రసాద వితరణ కొనసాగింది పట్టణంలో భక్తులు ఉత్సవ కమిటీ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ఉత్సవ కమిటీ సభ్యులు పుర ప్రముఖులు పాల్గొన్నారు. సాయంత్రం స్వామి వారికి పల్లకి సేవ కార్యక్రమాన్ని కొనసాగించారు.

## కొత్తగా అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు)గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ అశ్విని తానాజీ వాకడె



**కరీంనగర్, జూన్ 17(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కరీంనగర్ అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు)గా డాక్టర్ అశ్విని తానాజీ వాకడె మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వర్లు, ఆర్డీవో మహేశ్వర్, ఆర్డీవో కార్యాలయ అధికారి సుధాకర్ ఆమెకు పూలమొక్క అందించి స్వాగతం పలికారు.అనంతరం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో ఆమె అధికారికంగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు జిల్లా స్థాయి అధికారులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు అడిషనల్ కలెక్టర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## చమ్మర్తి ని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మార్వో మహబూబ్ చాంద్

**రాజంపేట, జూన్ 17(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
అన్నమయ్య జిల్లా రాజంపేట పట్టణము నందు మంగళవారం టిడిపి కార్యాలయంలో రాజంపేట టిడిపి పార్లమెంట్ ఇంచార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు ను సుండుపల్లె ఎమ్మార్వో మహబూబ్ చాంద్ మర్యాదపూర్వకంగా రావడం జరిగింది. రైల్వే కోడూరు నుండి ఇటీవల బదిలీలల్లో భాగంగా టి సుండుపల్లి కి బదిలీ అయిన ఎమ్మార్వో మహబూబ్ చాంద్ రాజంపేట టిడిపి పార్లమెంట్ ఇన్చార్జి చమర్తి జగన్మోహన్ రాజు ను కలవడం జరిగింది.అనంతరం సుండుపల్లె మండల సమస్యల గురించి వారిరువురు చర్చించడం జరిగినది. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ సుండుపల్లి మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ రైతు సమస్యలను ప్రజల సమస్యలను పరిష్కరించాలని ఎమ్మార్వోకు సూచించడం జరిగినది.

# రాష్ట్రీయ లోక్ దళ్ పార్టీలో చేరిన ప్రముఖ విద్యావేత్త డాక్టర్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి

పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమించిన ఆర్ ఎల్ డి జాతీయ అధ్యక్షులు, కేంద్రమంత్రి జయంత్ సింగ్ చౌదరి...



**హైదరాబాద్, జూన్ 17(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ప్రముఖ విద్యావేత్త, పర్యావరణ వేత్త, ఫ్యూచరిస్ట్ డాక్టర్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి రాష్ట్రీయ లోక్ దళ్ పార్టీ ఉపాధ్యక్షులుగా నియమితులయ్యారు. పార్టీ జాతీయ అధ్యక్షులు, కేంద్ర నైపుణ్యాభివృద్ధి శాఖ మంత్రి జయంత్ సింగ్ చౌదరి స్వయంగా పార్టీ కండువా కప్పి డాక్టర్ గోపాల్ రెడ్డిని ఆహ్వానించారు.ఈ చేరికతో పార్టీకి తెలంగాణ లో సామాజిక, పర్యావరణ, విద్యా రంగాల్లో మరింత పట్టు లభిస్తుందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. రెండు రోజుల రాష్ట్ర పర్యటన నిమిత్తం హైదరాబాద్‌కు విచ్చేసిన కేంద్రమంత్రి జయంత్ సింగ్ చౌదరి డాక్టర్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డిని పార్టీలోకి ఆహ్వానించారు. మంగళవారం కేంద్రమంత్రి తిరుగుప్రయాణం సందర్భంగా శంషాబాద్ విమానాశ్రయంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రీయ లోక్ దళ్ తెలంగాణ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్ కుమార్ డాక్టర్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డిని జయంత్ సింగ్ చౌదరికి పరిచయం చేశారు. డాక్టర్ గోపాల్ రెడ్డి గత 35 సంవత్సరాలుగా విద్యా, పర్యావరణ రంగాలలో చేసిన కృషిని, ఆయన నిస్వార్థ సేవలను దిలీప్ కుమార్ వివరించారు. కాగా గోపాల్ రెడ్డి నియామకం తక్షణమే అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని జయంత్ సింగ్ సూచించారు. "డాక్టర్ గోపాల్ రెడ్డి వంటి అనుభవజ్ఞుడు, అంకితభావం గల వ్యక్తి మా పార్టీలో చేరడం మాకు గర్వకారణం" అని జయంత్ సింగ్ చౌదరి ఈ సందర్భంగా పేర్కొన్నారు. డాక్టర్ గోపాల్ రెడ్డి ఆలోచనలు, కార్యాచరణ పార్టీకి కొత్త దిశానిర్దేశం చేస్తాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. కాగా డాక్టర్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి చేరికతో తెలంగాణ లో రాష్ట్రీయ లోక్ దళ్ పార్టీ సామాజిక, పర్యావరణ, విద్యా సమస్యలపై మరింత బలమైన గొంతుకను వినిపించే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఆయనకున్న విస్తృత అనుభవం, ప్రజల్లో ఉన్న విశ్వసనీయత పార్టీ బలోపేతానికి, ప్రజల్లోకి పార్టీ సందేశాన్ని మరింత ప్రభావవంతంగా తీసుకెళ్లడానికి దోహదపడతాయని భావిస్తున్నారు. పర్యావరణ పరిరక్షణ, సుస్థిర అభివృద్ధి, నాణ్యమైన విద్య వంటి అంశాలపై ఆయనకున్న లోతైన అవగాహన పార్టీ విధాన రూపకల్పనలో కీలక పాత్ర పోషిస్తుందనీ ఆర్ ఎల్ డి నాయకులు ఆశిస్తున్నారు. ఈ సందర్భంగా, కేంద్రమంత్రి జయంత్ సింగ్ చౌదరిని దిలీప్ కుమార్, డాక్టర్ గోపాల్ రెడ్డి తోపాటు రాష్ట్రీయ లోక్ దళ్ జాతీయ మహిళా అధ్యక్షురాలు కపిలవాయి ఇందిరా, ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్ వ్యవస్థాపక అధ్యక్షులు రంగయ్య పోలేబొకే, శాలువాతో ఘనంగా సత్కరించారు. డాక్టర్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి చేరిక పట్ల పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి. రానున్న రోజుల్లో తెలంగాణలో రాష్ట్రీయ లోక్ దళ్ విస్తరణకు ఈ చేరిక ఒక కీలక మైలురాయిగా నిలుస్తుందని, ప్రజల సమస్యల పరిష్కారానికి మరింత కృషి చేసేందుకు కోమటిరెడ్డి చేరిక ఊతమిస్తుందని ఆ పార్టీ నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# నేడు రైతు భరోసా దరఖాస్తుకు చివరి తేదీ



**మాడుగుల, జూన్ 17(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
మాడుగుల మండలంలోని 546 మంది కొత్తగా పట్టా పాస్ బుక్ పొందిన రైతులు వానాకాలం 2025 రైతు భరోసా కోసం దరఖాస్తు చేసుకోవచ్చు.
5-6-2025 లోగా వచ్చిన పట్టాదారు పాస్ బుక్కులకు సంబంధించి నేడు సాయంత్రం లోగా ఆయా రైతు వేదికలలో వ్యవసాయ విస్తరణ అధికారులకు కింది డాక్యుమెంట్లు అందజేయాలి:
- పట్టాదారు పాస్ బుక్ జిరాక్స్
- ఆధార్ జిరాక్స్
- బ్యాంక్ అకౌంట్ జిరాక్స్
- అప్లికేషన్ ఫారం

ఇంతకుముందు రైతు భరోసా పొందిన రైతులు మళ్లీ అప్లై చేయాల్సిన అవసరం లేదని మండల వ్యవసాయ అధికారి డి. అరుణకుమారి తెలిపారు.

## కాలినడకన తిరుమలకు చేరిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



**తిరుమల, జూన్ 17(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తొలిసారి శ్రీవారి దర్శనార్థం తిరుమలకు విచ్చేశారు. భక్తిభావంతో ఆదివారం ఉదయం ఆలిపిరి నుంచి కాలినడకన పాదయాత్రగా శ్రీవారి మెట్ల మార్గం గుండా తిరుమల శ్రేష్ఠక్షేత్రానికి చేరుకున్నారు. తిరుమల చేరుకున్న వెంటనే ముందుగా వరాహ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం శ్రీవారికి తలనీలాలు సమర్పించారు. అనంతరం దివ్యదర్శనంతో శ్రీ వెంకటేశ్వర స్వామిని సేవించారు. మంత్రి ప్రమాణ స్వీకారానికి ముందు చేసిన మొక్కు నెరవేర్చేందుకు ఈ యాత్ర చేపట్టినట్టు ఆయన పేర్కొన్నారు.

# అయితిపల్లి ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్

యువతకు ప్రోత్సాహం



పెగడపల్లి, జూన్ 17(నీలగిరి ఎక్స్‌ప్రెస్) జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలంలో అయితిపల్లి ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెగడపల్లి మండల కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ సంది మల్లారెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి విజేతగా నిలిచిన టీమ్‌కు బహుమతి అందజేశారు. యువత మత్తు పదార్థాలకు, ఇతర చెడు అలవాట్లకు బానిస కాకుండా క్రీడలను ప్రోత్సహించేందుకు ఈ టోర్నమెంట్ నిర్వహించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బొమ్మగోని జితేందర్ గౌడ్, పలుమారు అంజయ్య, అసరి తిరుపతి యాదవ్, బొమ్మగోని రాకేష్ గౌడ్, జిట్టవేణి గంగయ్య, పలుమారు మల్లయ్య, కున జలంధర్, జిట్టవేని రాజేశం మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సంక్షేమం - అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే విజయ రమణారావు





కాల్వశ్రీరాంపూర్, జూన్ 17(నీలగిరి ఎక్స్‌ప్రెస్) పెద్దపెల్లి జిల్లా కాల్వశ్రీరాంపూర్ మండలంలోని పెద్దంపేట, లక్ష్మీపూర్, ఆరేపల్లి, మల్యాల, మీర్జంపేట, తారుపల్లి గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేశారు. మిర్జాంపేట గ్రామంలో 13 లక్షల రూపాయలతో రామాలయం షెడ్డును ప్రారంభించారు. రైతు భరోసా,రుణమాఫీ,సన్నవడ్లకు బోనస్ వంటి పథకాలు రైతులకు ఎంతో లాభం కలిగించాయని, రైతును రాజుగా మార్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఇసుక మాఫియాను అరికట్టడం,ఇటుక బట్టీల యజమానులకు మట్టిని సరసమైన ధరకు అందించడం,ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సహకారం వంటి చర్యలు తీసుకున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య, ఏఎంసీ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ చదువు రామచంద్రారెడ్డి,ఇతర కాంగ్రెస్ నాయకులు,గ్రామ ప్రజలు,ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.

# జులై 9 సమ్మెకు శాతవాహన యూనివర్సిటీ కార్మికులు సిద్ధం



కరీంనగర్, జూన్ 17(నీలగిరి ఎక్స్ ప్రెస్) శాతవాహన యూనివర్సిటీ కమిటీ సమావేశంలో సిఐటియు జిల్లా కార్యదర్శి ఎడ్ల రమేష్ పాల్గొని జులై 9న జరగనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె ప్రాధాన్యతను వివరించారు. సమ్మె బుక్ లెట్స్ ఆవిష్కరించారు. 29 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్స్ తీసుకురావడం భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(1), 21, 24, 39(డి)కి విరుద్ధం అని పేర్కొన్నారు. కార్మిక సంఘాల ఏర్పాటు కష్టతరం,సమ్మె హక్కు కోల్పోవడం,ఉద్యోగ భద్రత, ఉపాధి భద్రత తగ్గిపోవడం వంటి సమస్యలు తలెత్తనున్నాయని తెలిపారు. 2025 మే 20న జరగాల్సిన సమ్మె,పహాల్గం ఉగ్రదాడి కారణంగా 2025 జూలై 9కి మార్పు చేసినట్లు వివరించారు. శాతవాహన యూనివర్సిటీ ఎంప్లాయిస్ & వర్కర్స్ సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు ముల్కల దేవేందర్, ప్రధాన కార్యదర్శి అంజయ్య, కోశాధికారి రాజు రజిత, ఉపాధ్యక్షులు రాజమల్లు, కనుకయ్య, దాసు, దినేశ్, పులి శ్రీనివాస్, సహాయ కార్యదర్శి దయమని, సభ్యులు పరుశురాం, రాజేందర్, శంకరయ్య, సందీప్, మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# తిమ్మాపూర్ మండలంలో అసైన్డ్ భూముల స్వాధీనానికి ఏఐఎఫ్బి నేతల డిమాండ్



కరీంనగర్, జూన్ 17(నీలగిరి ఎక్స్‌ప్రెస్) కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలోని నుస్తులాపూర్ రెవెన్యూ గ్రామ పరిధిలో 574, 576 సర్వే నంబర్లలో ఉన్న అసైన్డ్ భూమిని ప్రైవేట్ ఇంజనీరింగ్ విద్యాసంస్థ యాజమాన్యం అక్రమంగా కబ్జా చేసిందని ఏఐఎఫ్బి జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్ ఆరోపించారు. పీవోటీ - 1977 చట్టం ప్రకారం, అసైన్డ్ భూమిని అర్హులైన పేదలకు తిరిగి పంచాలని, లేదా ప్రభుత్వ అవసరాలకు వినియోగించాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ (సీసీఎల్ఏ) కార్యదర్శి మకరంద్, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అసైన్డ్ భూములను అక్రమంగా కొనుగోలు చేయడం, లీజుకు తీసుకోవడం చట్ట విరుద్ధం అని పేర్కొంటూ, కబ్జా చేసిన భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని, దీనిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 2007లో రెవెన్యూ అధికారులు భూమిని స్వాధీనం చేసుకున్నట్లు రికార్డుల్లో చూపించినప్పటికీ, తదుపరి కోర్టు కేసుల్లో విద్యాసంస్థ ప్రతినిధులకు చుక్కెదురైందని వివరించారు. అసైన్డ్ భూములను రెగ్యులరైజ్ చేయకుండా, ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు.

# మండల వ్యవసాయ అధికారిగా పి.సందీప్ నియామకం

రైల్వేకోడూరు, జూన్ 17(నీలగిరి ఎక్స్‌ప్రెస్) రైల్వేకోడూరు మండల వ్యవసాయ అధికారిగా పి. సందీప్ నుండి రైల్వేకోడూరుకు బదిలీపై రావడం జరిగింది. రైల్వే కోడూరు లో విధులు నిర్వహిస్తున్న వ్యవసాయ అధికారి సుధాకర్ చిట్వేలకు బదిలీ అవడం జరిగింది. ఈ సందర్భంగా చిట్వేల్ వ్యవసాయ అధికారి మాట్లాడుతూ సహకరించిన పాత్రికేయులకు, శ్రేయోభిలాషులకు, రైతులకు, సహచర సిబ్బందికి ధన్యవాదాలు తెలియజేస్తున్నారని అన్నారు.

# చెట్టు = అమ్మ, చెత్త = రోగం

చెట్టు మన జీవితానికి అమ్మంత ప్రాముఖ్యమైనది. అది మనకు ప్రాణవాయువును అందిస్తుంది, ప్రకృతిని సంరక్షిస్తుంది, మన శ్రేయస్సుకు తోడ్పడుతుంది. చెట్టు ఉంటే జీవితం ఉందని చెప్పడం అసత్యం కాదు. మరోవైపు, చెత్త అనేది రోగాలకు కారణమవుతుంది. చెత్త ఎక్కడైతే పేరుకుపోతుందో అక్కడ పర్యావరణం కలుషితమవుతుంది, నీరు, గాలి, నేల నాశనం అవుతాయి.

**చెట్టు ఎలా అమ్మలా ఉంటుంది:**

-మనకు ఆక్సిజన్ అందిస్తుంది.

-నీడ, చల్లదనం, ఆహారం, చెక్క, ఔషధాలు అందిస్తుంది.

-ప్రకృతి మనుగడలో కీలక పాత్ర పోషిస్తుంది.

**చెత్త ఎలా రోగంగా మారుతుంది:**

-చెత్త పేరుకుపోతే దోమలు, చీమలు, బ్యాక్టీరియా పుట్టుక.

-కాలుష్యం వల్ల శ్వాసకోశ, నీరు మరియు ఆహారానికి సంబంధించిన రోగాలు.

చెట్టు మన జీవితానికి అమ్మవంటిది. అందుకే మనం చెట్లను నాటాలి, వాటిని కాపాడాలి.

చెత్త మన జీవనానికి రోగం. అందుకే చెత్తను తగ్గించాలి, పునర్వినియోగం చేయాలి, పర్యావరణాన్ని స్వచ్ఛంగా ఉంచాలి.

"ప్రకృతిని ప్రేమిద్దాం, జీవనాన్ని కాపాడుకుందాం!"

మీ నరేష్ దండు సామాజిక కార్యకర్త

# పేదల సొంతింటి కల నెరవేరుస్తున్నాం..

-అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు..

-నియోజకవర్గంలో 3500 ఇండ్లు మంజూరు చేశాం..

-అదనంగా 1000 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తాం.

-అభివృద్ధి, సంక్షేమం రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం..

- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు..



పెద్దపల్లి, జూన్ 17(నీలగిరి ఎక్స్‌ప్రెస్) పెద్దపల్లి మండలం నిట్టూర్, తుర్కలమద్దికుంట గ్రామాల్లో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంఖుస్థాపనలు, ప్రారంభోత్సవాలు మరియు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు పట్టాలను అందజేసి ఇండ్లకు ముగ్గు పోసి ఇంటి నిర్మాణాల పనులను పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ప్రారంభించారు. అనంతరం తుర్కమద్దికుంట గ్రామంలో బడిబాట కార్యక్రమంలో భాగంగా పిల్లలకు దుస్తువులు అందజేసి పిల్లలకు అక్షరాభ్యాసం ఎమ్మెల్యే విజయరమణ రావు చేపించారు.

**ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ..**

పార్టీలు మరియు రాజకీయాలకతీతంగా పేదల సంక్షేమం కోసం కృషి చేస్తానని ఎమ్మెల్యే విజయరమణ రావు అన్నారు. బీఆర్ఎస్ హయాంలో ప్రజలను నమ్మించి మోసం చేశారని ఆరోపించారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రాష్ట్ర వ్యాప్తంగా 22 వేల 500 కోట్లతో మొదటి విడతలో 4 లక్షల 50 వేల ఇండ్లు మంజూరు చేసిందని, రాబోయే 3 సంవత్సరాలలో మొత్తం 20 లక్షల ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలనేది ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. నిరు పేదలకు పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేశామని, రాబోయే 3 సంవత్సరాలలో మరో మూడు విడతలుగా ఇండ్లు ఇస్తామని అన్నారు. కక్ష సాధింపు చర్యలకు తమ ప్రభుత్వం దూరంగా ఉంటుందని గత ప్రభుత్వం ఎంపిక చేసిన లబ్ధిదారుల పేర్లు మార్చకుండా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను రూ 6 కోట్లకు పైగా ఖర్చు పెట్టి వసతులు కల్పించి అందించామని అన్నారు. రైతన్నలకు 21 వేలకోట్ల రుణమాఫీ ఏకకాలంలో చేశామని తెలిపారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా పేదలకు రేషన్ ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని, సన్న వడ్లకు ప్రభుత్వం రూ. 500 బోనస్ అందిస్తుందని, గతం కంటే ఎక్కువగా పెట్టుబడి సహాయం రైతు భరోసా క్రింద రూ. 12000 ఎకరానికి అందిస్తున్నామని తెలిపారు. మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం, ఆరోగ్యశ్రీ పరిధి రూ.10 లక్షలకు పెంపు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ. 500 లకు గ్యాస్ సిలిండర్, సన్న రకం బియ్యం సరఫరా వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు.

గతంలో ఎన్నికల ముందు హడావుడిగా పూర్తికాని ఇండ్లకు, కరెంట్ స్ట్రీట్ లైట్ రోడ్లు, త్రాగు నీరు, డ్రైనేజీ వ్యవస్థ వంటి మౌలిక సదుపాయాలు లేకుండానే లబ్ధిదారులను ఎంపిక చేశారని, తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన పనులు కల్పించి 466 ఇండ్లు పంపిణీ చేశామని అన్నారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి తీరుతామని హామీ ఇచ్చారు. పెద్దపల్లి జిల్లాకు రూ. 38 కోట్లు సన్న వడ్లకు బోనస్ ఇస్తే, కేవలం పెద్దపల్లి నియోజకవర్గ రైతులకు రూ. 31 కోట్లు బోనస్ చెల్లించామని పేర్కొన్నారు. సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేస్తూ ఇచ్చిన హామీలను దశల వారీగా నెరవేరుస్తున్నామని అన్నారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మరియు పాఠశాల యాజమాన్యం తదితరులు ఎమ్మెల్యే గారిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ముత్యాల నరేష్ మరియు మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీ లు మరియు మాజీ జడ్పీటీసీ మరియు కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ నాయకులు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.


# నాయనపల్లి మైసమ్మ తల్లి దర్శనంలో టీపీసీసీ ఉపాధ్యక్షుడు వంశీకృష్ణ



లింగాల, జూన్ 17(నీలగిరి ఎక్స్ ప్రెస్) : లింగాల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గత అసెంబ్లీ ఎన్నికల ముందు నాయనపల్లి మైసమ్మ తల్లి ని దర్శించుకుని అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ అఖండ మెజార్టీతో గెలవాలని ప్రార్థించారు. ఈ రోజు మైసమ్మ తల్లి కోరికలు తీర్చినందుకు మొక్కులు చెల్లించేందుకు ఎమ్మెల్యే వంశీకృష్ణ, రాష్ట్ర నాయకుడు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మండల నాయకులు, కార్యకర్తలు నాయనపల్లి మైసమ్మ తల్లి దేవస్థానానికి విచ్చేసి భక్తి చేతులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకుడు శ్రీనివాసరావు, మండల పార్టీ అధ్యక్షుడు నాగేశ్వరరావు, అచ్చంపేట నాయకులు హరి నారాయణ గౌడ్, కుందా మల్లికార్జున్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు రాజగోపాల్, డాక్టర్ బిక్కు నాయక్, ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పర్యవేక్షించిన వొడితల ప్రణవ్.

-పెద్దపాపయ్యపల్లి గ్రామంలో లబ్ధిదారుల సంతోషం
-ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ప్రణవ్..
-ధర్మరాజ్ పల్లి గ్రామంలో లబ్ధిదారుల సంతోషం,భావోద్వేగం.
- ప్రతీ గడపకు కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు..





**హుజురాబాద్, జూన్ 17(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
పదేళ్ల తర్వాత గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేదింటి సొంతింటి కలను నెరవేరుస్తున్నామని,అది కేవలం ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యం అవుతుందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. సోమవారం రోజున హుజురాబాద్ మండల పరిధిలోని పెద్దపాపయ్యపల్లి గ్రామంలో 27 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా 20 మంది లబ్ధిదారులకు పట్టాల పంపిణీ చేశారు.ధర్మరాజ్ పల్లిలో పైలెట్ ప్రాజెక్టుగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను స్వయంగా గ్రామస్తుల తో కలిసి పరిశీలించారు.ఇళ్లను పరిశీలిస్తున్న క్రమంలో మహిళ లబ్ధిదారులు ఒకింత భావోద్వేగానికి గురయ్యారు. పదేళ్లుగా గుడిసేలో నివసిస్తూ వర్షాకాలంలో అనేక ఇబ్బందులు పడ్డామని ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత సంతోషంగా ఉందని లబ్ధిదారులు అంటున్నారు.

**వొడితల ప్రణవ్ ఆపద్బాంధవుడు**
గతంలో పెద్దపాపయ్యపల్లి గ్రామంలో గుండేటి సరిత అనే మహిళ ఇళ్లు అకాల వర్షానికి కూలగా ఇందిరమ్మ ఇళ్లు ఇస్తానని మాటఇవ్వగా ఇచ్చిన మాట ప్రకారం పట్టాను ఆ కుటుంబానికి అందజేశారు.

**కాంగ్రెస్ ప్రభుత్వం ను విమర్శించే నైతిక అర్హత బి.ఆర్.ఎస్ పార్టీ కి లేదు**
కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని గ్రామానికి 98 ఇళ్లు మంజూరు చేసి రెండవ విడత డబ్బులు కూడా లబ్ధిదారుల ఖాతాలో జమ చేశామని ఇది కాంగ్రెస్ ప్రభుత్వం పేదవారి పట్ల ఉన్న చిత్తశుద్ధి అని అన్నారు. పదేళ్లుగా ఒక్క ఇళ్ళు కూడా ఇవ్వని వారు ఇప్పుడు ఇందిరమ్మ ఇళ్ల గురించి మాట్లాడే నైతిక అర్హత లేదని అన్నారు.భవిష్యత్తులో కాంగ్రెస్ ప్రభుత్వం నుండి ప్రవేశపెట్టే ఏ పథకం అయినా ప్రజలకు చేరువలో తీసుకొస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మండల నాయకులు,గ్రామ స్థాయి నాయకులు పాల్గొన్నారు.

# గజ్వేల్ లో పెండింగ్లో ఉన్న పనులను పూర్తి చేయించి కాంగ్రెస్ పార్టీ తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలి







- మనోహర్ యాదవ్.

**ప్రజ్ఞాపూర్, జూన్ 17(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
వికసిత భారతదేశపు అమృతకాలం 11 సంవత్సరాలైన నేపథ్యంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 1 వార్డులో ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు మొక్కను నాటి 11 సంవత్సరాల నరేంద్ర మోడీ సుపరిపాలనను వివరిస్తూ సాహసేపేతమైన నిర్ణయాలను అలాగే పథకాలపై ప్రజలకు తెలియజేయడం జరిగింది అని బీజేపీ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ బిజెపి అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్ మాట్లాడుతూ గజ్వేల్ మున్సిపాలిటీలో పెండింగ్లో ఉన్న పనులను పూర్తి చేయించి కాంగ్రెస్ పార్టీ తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలి. కాంగ్రెస్ ప్రభుత్వ మంత్రులు పర్యటనలకే పరిమితమయ్యారు తప్ప పనుల పరిష్కారానికి దారి చూపడం లేదు. గత బిఆర్ఎస్ నాయకుల మాదిరిగా పనుల పరిష్కారానికి కృషి చేయడం లేదు మల్లన్న సాగర్ ప్రాజెక్టు కోసం సర్వస్వం పోగొట్టుకొని వచ్చిన ఆర్ అండ్ ఆర్ కాలనీ ప్రజల సమస్యలపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో గతంలో స్వయంగా ఆర్ అండ్ ఆర్ కాలనీని సందర్శించి ప్రజల సమస్యలు తీరుస్తానన్న హామీని నిలబెట్టుకోవాలి. స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వ ప్రకటనను స్వాగతిస్తున్నాం కానీ శాసన సభ ఎన్నికల్లో ఇచ్చిన హామీకి కట్టుబడి ఈ ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు. స్వాతంత్ర్యం అనంతరం మొదటి సారి జనగణనతో పాటు కులగణన చేయాలని చారిత్రాత్మక జనాభాసేకరణ చేయాలని కేంద్ర బిజెపి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. 34 లక్షల మంది కేంద్ర ప్రభుత్వ నియమిత సిబ్బంది తో జరగనున్న ఈ జనాభాసేకరణ వలన దేశంలోని అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలలో తీసుకోవాల్సిన ప్రాధాన్యతలకు నూతన ఒరవడి ఏర్పడుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు నత్తి శివకుమార్, బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు చేప్యాల వెంకట్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు నాగు ముదిరాజ్, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ బిజెపి ఉపాధ్యక్షులు మైస విజయ్, చేన్నోజి నీరజ, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ బిజెపి కోశాధికారి లింగంపల్లి హరి, బిజెపి నాయకులు చీల్వేరి కుంకుమ రాణి, దుబ్బకంట భక్త మాల, ఏర్రవల్లి రాజు, రాజేశ్వర్ చారి, స్వారాజ్యలక్ష్మి, మైస స్వామి తదితరులు పాల్గొన్నారు.

# కోట్లల్లో ప్రకటనలు.. పిల్లర్లకే పరిమితమైన పనులు..





**ఆదిలాబాద్,జూన్ 17 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
: ప్రతి రోజు కోట్ల రూపాయల అభివృద్ధి జరుగుతోందంటూ ఓ వైపు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటనల వర్షం కురిపిస్తుంటే.. మరోవైపు అభివృద్ధి పనులు మాత్రం ఎక్కడికక్కడ నిలిచిపోయిన పరిస్థితి నెలకొంది. ఆదిలాబాద్ పట్టణంలోని కైలాస్ నగర్‌లో చిరు వ్యాపారుల సౌకర్యార్థం గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పనులను ప్రారంభించారు. పనులు పూర్తి చేసేందుకు గతంలో నిధులు సైతం మంజూరు కాగా.. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడంతో పనులు పిల్లర్ల వద్దనే ఆగిపోయాయి. వందలాది మంది వ్యాపారం చేసుకోవాల్సిన స్థలం.. సగం పనులతో నిర్మానుష్యంగా కనిపిస్తుండడం ప్రభుత్వ చిత్తశుద్ధి ఏంటో అర్థమవుతుంది. నిధులు విడుదల చేసి పనులు పూర్తి చేయాలని ఇటీవల మాజీ మంత్రి జోగు రామన్న సైతం జిల్లా ఉన్నతాధికారులను కలిసి నివేదించారు.

# ఘనంగా మెడికల్ హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్ ఆవిర్భావ దినోత్సవం



**కల్వకుర్తి, జూన్ 17(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో తెలంగాణ మెడికల్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ 11వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కామ్రేడ్ మైకేల్ మనోహర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో యూనియన్ జెండాను సీనియర్ కామ్రేడ్ సంపత్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ మెడికల్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్స్ స్వప్న,ఉదయ్, నర్సింగ్ ఆఫీసర్ జాయ్ మెర్సీ,సునీత,బాలమణి,అనిత,వసంత,ప్రభావతి,ప్రేమలత,విజయ్ లక్ష్మి, కవిత,కావ్య, ల్యాబ్ టెక్నిషియన్ రహీమ్,రఘు,శ్రీకాంత్,శ్రీను మరియు తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాన సత్రానికి అధ్యక్షులుగా రమేష్

-బచ్చు రాములు ను ఘనంగా సన్మానించిన గద్వాల జిల్లా ఆర్యవైశ్యులు



**వనపర్తి,జూన్ 17(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ శక్తిపీఠమైన అల్లంపూర్లో వాసవినిత్య అన్నదాన సత్రంఅధ్యక్షునిగా కల్వ రమేష్ 40 ఓట్లతో విజయం సాధించినారు.
ఇట్టి వాసవి నిత్య అన్నదాన సత్రానికి కార్య సమావేశంలో వనపర్తి పట్టణ కన్యకా పరమేశ్వరి గుడి ఆర్యవైశ్య సంఘానికి అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడిన బచ్చు రాముకికుడా ఘనంగా శాలువాలతో సన్మానించడం జరిగింది.వనపర్తి లో ప్రముఖ వ్యాపారవేత్త మారం బాల్లీశ్వరయ్యకి వనపర్తి ఆర్యవైశ్య సంఘ మాజీ కన్వీనర్ పూరి బాలరాజుకి వాసవి అన్నదాన సత్రానికి ఉపాధ్యక్షులుగానియమించడం జరిగింది.ఈ విధంగా వనపర్తి జిల్లాలో పెద్ద ఎత్తున వనపర్తిలో సేవ చేయడానికి ఆర్యవైశ్యులు ముందు ఉంటారని రమేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన పలువురినిసన్మానం చేయడం జరిగింది, వనపర్తి ఆర్యవైశ్య గుడిని ముందుకు తీసుకెళ్లాలని, ఆర్యవైశ్యులకు వాసవి ఫంక్షన్ హాల్ కట్టియాలని రమేష్ రమేష్ అన్నారు. అనంతరం బచ్చు రాముకి శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు. గద్వాల జోగులాంబజిల్లా నుండి తప్పకుండా సహాయ సహకారాలందిస్తామని వారు ఉన్నారు. అనంతరం వనపర్తి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బచ్చు రాము మాట్లాడుతూ ఫంక్షన్ హాల్ ఆర్యవైశ్యులకే కాదు ఇతర కులాలకు కూడా అతి తక్కువ కిరాయి ఇవ్వబడునని ఆయన తెలిపారు,ఈ కార్యక్రమంలో లెగిసెట్టి సాయి ప్రసాద్ ఎల్ అశోక్, కేకే, మూర్తి తదితరులు ఉన్నారు.

# సమస్యల పరిష్కారం కోసమే భూభారతి

రెవెన్యూ సదస్సులో అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు




**మదనాపురం, జూన్ 17 ( నీలగిరి ఎక్స్ ప్రెస్):**
మండల కేంద్రంలోని దుప్పల్లి గ్రామంలో రైతుల సమస్యల పరిష్కారం కోసమే తెలంగాణ ప్రభుత్వం భూభారతిని రూపొందించిందని రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు అన్నారు. మదనాపురం మండలంలోని దుప్పల్లి గ్రామంలో మంగళవారం నాడు నిర్వహించిన రెవెన్యూ సదస్సును పరిశీలించి అధికారులతో మాట్లాడారు. బాధితుల నుండి వచ్చిన దరఖాస్తులు, వారి సమస్యల పట్ల సత్వరమే పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు.దరఖాస్తులన్నింటినీ ఆన్లైన్లో పొందుపరచాలన్నారు. సమస్యలపై రైతులు అందించే ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించాలని వెల్లడించారు. కార్యక్రమంలో తహసిల్దార్ జెకె మోహన్, రెవెన్యూ అధికారులు రాజేశ్వరి, సుచరత, శ్రీధర్, దుప్పల్లి గ్రామ రైతులు ప్రజలు పాల్గొన్నారు.

# ఢిల్లీలో కుండపోత వర్షం.. నీట మునిగిన లోతట్టు ప్రాంతాలు..



ఢిల్లీ జూన్ 17(నీలగిరి ఎక్స్ ప్రెస్)
దేశ రాజధాని ఢిల్లీ లో కుంభవృష్టి కురిసింది. నగరంలోని పలు ప్రాంతాల్లో కుండపోత వర్షం పడటంతో లోతట్టు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. రోడ్లపై భారీగా వరదనీరు నిలువడంతో చెరువులను తలపిస్తున్నాయి. దాంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మహిపాల్‌పూర్ ఏరియాలోని ఓ కూడలిలో వరదనీరు నిలువడంతో వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి.మహదేవ్ రోడ్, వీడీ మార్గ్, నోయిడా సెక్టార్ 11 తదితర ప్రాంతాల్లో మంగళవారం సాయంత్రం కుంభవృష్టి పడింది. మధ్యాహ్నం వరకు ఎండలు దంచికొట్టాయి. సాయంత్రానికి ఒక్కసారిగా వాతావరణం చల్లబడింది. ఆ వెంటనే భారీగా వర్షం మొదలైంది. మహిపాల్‌పూర్ ఏరియాలో రోడ్లపై వరదనీరు నిలువడంతో వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయిన దృశ్యాలను చూడవచ్చు.

## నిలకడగా సోనియా గాంధీ ఆరోగ్యం..



న్యూఢిల్లీ జూన్ 17(నీలగిరి ఎక్స్ ప్రెస్)
కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ సోనియా గాంధీ ఆరోగ్యం నిలకడగా ఉందని సర్ గంగా రామ్ ఆస్పత్రి వర్గాలు వెల్లడించాయి. ఉదర సంబంధిత సమస్యలతో బాధపడుతున్న ఆమె ఆదివారం రాత్రి ఆస్పత్రిలో చేరిన సంగతి తెలిసిందే. ఇవాళ సోనియా ఆరోగ్య పరిస్థితిపై ఆస్పత్రి చైర్మన్ అజయ్ స్వరూప్ మాట్లాడారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్యం నిలకడగా ఉందని, చికిత్సకు సహకరిస్తున్నారని పేర్కొన్నారు. ఉదర సంబంధిత సమస్య నుంచి ఆమె పూర్తిగా కోలుకుంటున్నారని తెలిపారు. ఆమె డైట్‌ను పూర్తిగా పర్యవేక్షిస్తున్నామని చెప్పారు.సోనియా గాంధీ డిశ్చార్జి తేదీని ఇంకా నిర్ణయించలేదన్నారు. డాక్టర్ ఎస్ నందే, డాక్టర్ అమితాబ్ యాదవ్ సోనియా ఆరోగ్య పరిస్థితితో పాటు డైట్‌ను పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. జూన్ 9వ తేదీన మెడికల్ చెకప్ నిమిత్తం సోనియా ఆస్పత్రికి వెళ్లిన విషయం విదితమే.

## యూఎస్‌లో పాక్ ఆర్మీ చీఫ్‌కు అవమానం






జూన్ 17(నీలగిరి ఎక్స్ ప్రెస్) –హైదరాబాద్
అమెరికా పర్యటనలో పాక్ ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్‌కు చేదు అనుభవం ఎదురైంది. వాషింగ్టన్‌లో మునీర్ ఉంటున్న హోటల్ ముందు పెద్ద ఎత్తున జనాలు గుమిగూడి, అతడికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పాకిస్తాన్‌లో ప్రజాస్వామ్యానికి ఆసిమ్ మునీర్ అడ్డుగా ఉన్నాడని ఆరోపించారు. హోటల్ భవనం నుంచి పాక్ ఆర్మీ చీఫ్ బయటకు వెళ్తుండగా ప్రజలు "ఆసిమ్ మనీర్ ..సామూహిక హంతకుడివి, నువ్వు నియంత" అంటూ నినాదాలు చేశారు. ఇప్పుడు దీనికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. అమెరికాతో సైనిక, వ్యూహాత్మక సంబంధాలను బలోపేతం చేసే లక్ష్యంతో ఐదు రోజుల అధికారిక పర్యటన కోసం మునీర్ ఆదివారం వాషింగ్టన్ వెళ్లినట్లు ఆ దేశ మీడియా చెబుతోంది.

## ఆర్కే సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో వరల్డ్ కరాటే డే వేడుకలు



దేవరకొండ, జూన్ 17(నీలగిరి ఎక్స్ ప్రెస్)
దేవరకొండ స్థానిక బాలుర జూనియర్ కాలేజ్ ఆవరణలో జేకేఏ దేవరకొండ కరాటే అసోసియేషన్ మాస్టర్ శ్రీను నిర్వహించిన వరల్డ్ కరాటే డే ను ఆర్కే సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కరాటే మాస్టర్ శ్రీను మాట్లాడుతూ ఆర్కే సేవా ఫౌండేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. కరాటే వలన శరీరంపై శ్రద్ధ, ఏకాగ్రత, నిబద్ధత, క్రమశిక్షణ పెరుగుతాయని, తల్లిదండ్రులు తమ పిల్లలకు కరాటే నేర్పించాలని కోరారు. ఆర్కే సేవా ఫౌండేషన్ అధ్యక్షుడు పున్న రామకృష్ణ మాట్లాడుతూ చిన్న పిల్లల ఉత్సాహం చూస్తుంటే ముచ్చటే స్తుందని పేర్కొన్నారు. మాస్టర్ శ్రీను ను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఎండీ అన్వార్, జానకిరామ్, శివ, ఎండీ మాకబుల్, గుండాల వెంకట్ యాదవ్, పీఈటీ శ్రీను, డాన్స్ మాస్టర్ జగన్, టీ.ప్రతాప్, లింగం, ఇతర మాస్టర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ అత్యుత్సాహం రూ.35లక్షలు వృథా




యాదాద్రి,జూన్ 17(నీలగిరి ఎక్స్‌ప్రెస్)
మున్సిపాలిటీ అతి ఉత్సాహం.. కుదరదు పొమ్మన్న రైల్వేశాఖ.. ఫలితంగా లక్షల రూపాయలతో అండర్ పాస్ బ్రిడ్జి పేరుతో నిర్మించిన రహదారి నిరుపయోగంగా మారింది. దీనికి రైల్వేశాఖ నుంచి మునిసిపాలిటీ ముందస్తుగా లిఖితపూర్వక అనుమతులు పొందకపోవడమే కారణమని తెలుస్తోంది. దీంతో భువనగిరి అర్బన్‌కాలనీ వాసులకు సులభ ప్రయాణంపై నిరాశే మిగిలింది. భువనగిరిలోని అర్బన్‌కాలనీ బలహీనవర్గాల కాలనీగా ప్రసిద్ధి. సుమారు 30 ఏళ్ల క్రితం రైల్వే పట్టాలకు అవతల వైపు ఏర్పాటైన ఈ కాలనీ మూడు మునిసిపల్ వార్డుల్లో విస్తరించి ఉండగా, సుమారు ఆరు వేల మంది నివసిస్తున్నారు. ఈకాలనీకి స్థానిక పాత బస్టాండ్ సమీపంలోని రైల్వే గేటు నుంచి వెళ్లాల్సి ఉంటుంది. అయితే ప్రతీ 24 గంటల్లో సుమారు 150 మార్లకుపైబడి రైల్వేగేట్ పడుతుండటంతో కాలనీకి రాకపోకలు ప్రయాసగా మారింది. ఓ దశలో రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్‌వోబీ) నిర్మాణం కోసం సర్వే జరిగినప్పటికీ పలు సాంకేతిక కారణాలతో అనుమతులు లభించలేదు. దీంతో రాకపోకల కష్టాలు తీర్చాలన్నది కాలనీ వాసులందరి ఏకైక డిమాండ్‌గా మారింది. ఈ నేపథ్యంలో గత ప్రభుత్వ హయాంలో కిసాన్‌నగర్ అండర్ పాస్ రైల్వే బ్రిడ్జి నుంచి కాలనీ వరకు సుమారు రూ.3కోట్ల వ్యయంతో ప్రైవేట్ భూమిని సేకరిం చి బీటీ రోడ్డు నిర్మించడంతో కొంతమేర కష్టాలు తీరాయి. అలాగే అర్బన్‌కాలనీ, ఎగువ భాగంలో ని వర్షం, మురుగు నీరు రైల్వే పట్టాల ఇవతల వైపు ఉన్న మురుగు కాల్వలోకి ప్రవహించేందు కు గతంలో రైల్వే పట్టాల కింద నిర్మించిన కల్వర్టును అభివృద్ధి చేసి రహదారిగా వినియోగించాలని బీటీ రోడ్ నిర్మాణ సమయంలోనే ప్రతిపాదించారు. సంబంధిత పనుల కోసం రూ.25 లక్షల మునిసిపల్ నిధులతో టెండర్ పిలిచి పనులు పాక్షికంగా పూర్తి చేశారు. అనంతరం జరిగిన జనరల్ ఎన్నికల్లో ప్రభుత్వం మారినా, ఇటీవలే మరో సుమారు రూ.10లక్షలతో మిగు లు పనులు పూర్తి చేశారు. మురుగు, వరద నీరు ప్రవాహానికి కాల్వను నిర్మించి మిగతా పరిధి నుంచి ట్రాక్ వరకు వాహనాలు ప్రయణించేలా సీసీ రోడ్డు నిర్మించారు. అంతేగాక బ్రిడ్జికి ఇరువైపులా కనెక్టివిటీ రోడ్స్ నిర్మించారు. అండర్‌పాస్ బ్రిడ్జిలో లైట్ల ఏర్పాటుకు ఇటీవలే. ప్రతిపాదించారు. అంతేగాక బ్రిడ్జికి ఇరువైపులా వీధి దీపాల కోసం ట్రాన్స్‌కో విద్యుత్ స్తంభాలు కూడా ఏర్పాటు చేసింది. దీంతో ఆ మార్గంలో ఇటీవలే రాకపోకలు ప్రారంభమయ్యాయి. అధికారికంగా ప్రారంభించేందుకు శిలాఫలకం దిమ్మెను కూడా నిర్మించారు. ఇంతవరకు బాగానే ఉన్నా అసలు కథకు ఇక్కడే తెరలేచింది. ఫలితంగా నూతనంగా నిర్మించిన ఈ మార్గంలో రాకపోకలు నిలిచిపోగా, లక్షలాది రూపాయల ప్రజాధనం నిరుపయోగంగా మారింది.

**– అసలేం జరగిందంటే..**

సొంత పనులైనా, మరో ప్రభుత్వశాఖ పరిధిలో పనులు చేయాలంటే మందుస్తు అనుమతులు తప్పనిసరి. ప్రత్యేకించి లక్షల రూపాయల వ్యయంతో పనులు చేపట్టే ముందు మరింత జాగ్రత్తలు తీసుకోవాలి. కానీ ఇవేమి పట్టని అప్పటి, ఇప్పటి ప్రభుత్వాల హయాంలో నాటి, నేటి మునిసిపల్ అధికారులు ఒత్తిడికి తలొగ్గారు. ఫలితంగా రైల్వేశాఖ అనుమతులు తీసుకోకుండానే లక్షల రూపాయల వ్యయంతో మురుగు కాల్వను అండర్‌పాస్ బ్రిడ్జి పేరుతో అభివృద్ధి చేశారు. అయితే కొద్ది మంది రైల్వే అధికారులతో ఉన్న పరిచయాలతో పనులను నెట్టుకొచ్చినప్పటికీ ఇవి పూర్తయ్యాక అసలుకు ఎసరు వచ్చినట్టయింది. మురుగు కాల్వను అండర్‌పాస్ బ్రిడ్జిగా అభివృద్ధి చేసి ప్రజా రవాణాకు వినియోగిస్తున్నట్టు వచ్చిన సమాచారంతో రైల్వే ఉన్నతాధికారులు ఆగ్రహం వ్యక్తం చేసి రాకపోకలను నిలిపివేశారు. బ్రిడ్జికి ఇరువైపులా దిమ్మెలు తొలగించినా, ఈ మార్గంలో ప్రయాణించినా చట్టరీత్యా నేరమని, ఉల్లంఘిస్తే కేసులు తప్పవని హెచ్చరించి దీనిపై కాలనీల్లో ప్రచారం నిర్వహించారు. అనుమతులు తీసుకోకుండా అభివృద్ధి పనులు నిర్వహిస్తే రైల్వే లైన్‌కు ఇబ్బందిగా మారుతుందని, వాహనాలపై భాగంలో లైట్ల కోసం చేసే వైరింగ్‌తో రైల్వే ట్రాక్‌కు ప్రమాదం ఉంటుందని అధికారులు ఆగ్రహం వ్యక్తం చేశారని తెలిసింది. ఈ నేపథ్యంలో కారు, ఆటోలు, ద్విచక్ర తదితర చిన్న వాహనాలు మాత్రమే ప్రయాణించేలా, ఎత్తయిన వాహనాలను నియంత్రించేలా బ్రిడ్జికు ఇరువైపులా హైట్ గేట్ ఏర్పాటు చేయాలని అధికారులు భావించారు. కానీ, ఈ ప్రతిపాదనను కూడా పలు సాంకేతిక కారణాలతో రైల్వే ఉన్నతాధికారులు తిరస్కరించినట్టు తెలుస్తున్నది. దీంతో లక్షలాది రూపాయలతో అభివృద్ధి చేసిన అండర్ పాస్ బ్రిడ్జి వినియోగంపై అనుమనాలు నెలకొన్నాయి. ప్రజల సమస్యలను తీర్చేందుకు ప్రముఖులు, మునిసిపాలిటీ చేసిన ప్రయత్నాలు సబబుగా ఉన్నా రైల్వేశాఖ అనుమతులు తీసుకోవడంలో చూపిన అలసత్వం ఫలితంగానే నేడు ఈ పరిస్థితి నెలకొన్నదని పలువురు పేర్కొంటున్నారు. అయితే కాలనీవాసులు మాత్రం కనీసం కారు తదితర తేలికపాటి వాహనాల ప్రయాణాలకు రైల్వేశాఖ అనుమతులు ఇవ్వాలని కోరుతున్నారు.

# విత్తన చట్ట పరిశీలనకు హర్యానాలో తెలంగాణ రైతు కమిషన్ పర్యటన

### హై పవర్ కమిటీతో నేడు కీలక భేటీ



హైదరాబాద్, జూన్ 17(నీలగిరి ఎక్స్‌ప్రెస్):
తెలంగాణ రాష్ట్రానికి సమగ్ర విత్తన చట్టాన్ని రూపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన విత్తన చట్టం ముసాయిదా కమిటీ సభ్యులు, రాష్ట్ర రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి ఆధ్వర్యంలోని ప్రతినిధుల బృందం హర్యానా పర్యటనకు బయల్దేరింది. మంగళవారం ఉదయం శంషాబాద్ విమానాశ్రయం నుంచి చండీగఢ్ చేరుకున్న వారు, సాయంత్రం 4 గంటలకు పంచకులలోని హర్యానా వ్యవసాయ శాఖ కార్యాలయంలో అక్కడి అధికారులతో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి, సీడ్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డి, కమిటీ సభ్యులు దొంతి నర్సింహారెడ్డి, రామనుజేయులు, శివప్రసాద్, వ్యవసాయ అధికారి హరి వెంకట ప్రసాద్ పాల్గొన్నారు. హర్యానా నుంచి వ్యవసాయ అధికారులు ప్రదీప్ మీల్, అమిత్ కుమార్‌తోపాటు హర్యానా సీడ్ కార్పొరేషన్ ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా హర్యానాలో ఇప్పటికే అమలవుతున్న విత్తన చట్టం, సీడ్ సవరణ బిల్లుకు సంబంధించిన అమలు విధానాలు, అనుభవాలపై చర్చ జరగింది. వాటి ఆధారంగా తెలంగాణ రాష్ట్రం చట్ట రూపకల్పనకు అవసరమైన సమాచారాన్ని సేకరించింది. మరోవైపు తెలంగాణలో అమలవుతున్న రైతు సంక్షేమ పథకాలను ప్రతినిధుల బృందం వివరించింది. ముఖ్యంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేపట్టిన రైతు భరోసా, 21 వేల కోట్ల రుణమాఫీ, సీజన్‌కు ముందు నగదు సహాయం, సన్నాల కోసం రూ.500 బోనస్, సబ్సిడీపై యంత్రపరికరాల పంపిణీ, గిరిజన ప్రాంతాల్లో అమలవుతున్న 'ఇందిరా సౌరగిరి జలవికాసం' పథకాలను హర్యానా అధికారులకు వివరించారు. పర్యటన రెండో రోజైన బుధవారం స్థానిక హరిపూర్ బ్లాక్ పరిధిలోని రాయ్‌పూర్ రాణి గ్రామాన్ని సందర్శించనున్న ప్రతినిధులు, అక్కడి రైతులతో విత్తన చట్టం అమలు వివరాలు తెలుసుకోనున్నారు. అనంతరం పంచకులలో హై పవర్ కమిటీతో భేటీ కానుంది. ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు రెండు సెషన్లుగా ఈ భేటీ జరుగనుంది. దేశవ్యాప్తంగా రైతుల సమస్యలపై సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన హై పవర్ కమిటీ ఇప్పటికే పలు రాష్ట్రాల్లో అమలవుతున్న వ్యవసాయ విధానాలను అధ్యయనం చేస్తోంది. నేడు జరిగే సమావేశంలో తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న వ్యవసాయ విధానాలు, ప్రధాన పంటలు, రైతుల సవాళ్లపై సమగ్రంగా చర్చించనున్నారు. ఈ సమావేశానికి రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి, సీడ్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డి, వ్యవసాయ శాస్త్రవేత్త రామనుజేయులు, పర్యావరణ వేత్త దొంతి నర్సింహారెడ్డి, వ్యవసాయ అధికారులు హాజరుకానున్నారు.

# పాఠశాలకు బాంబు బెదిరింపులు..




న్యూఢిల్లీ –జూన్ 17(నీలగిరి ఎక్స్ ప్రెస్)
దేశంలో బాంబు బెదిరింపులు ఆందోళన కలిగిస్తున్నాయి. పలు కార్యాలయాలకు, ముఖ్యమంత్రులకు, విమానాలకు, పాఠశాలలకు వరుస బాంబు బెదిరింపులు వస్తున్నాయి. తాజాగా కర్ణాటక రాష్ట్రంలోని ఉడిపిలో గల ఓ ప్రైవేట్ పాఠశాలకు ఇలాంటి బెదిరింపులే వచ్చాయి.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఉడిపి జిల్లాలోని విద్యోదయ పబ్లిక్ స్కూల్ కు ఈమెయిల్ ద్వారా బాంబు బెదిరింపులు వచ్చాయి. వెంటనే అప్రమత్తమైన పాఠశాల యాజమాన్యం పోలీసులకు ఫిర్యాదు చేసింది. సమాచారం అందుకున్న ఉడిపి పోలీసులు హుటాహుటిన పాఠశాల వద్దకు చేరుకొని తనిఖీలు చేపట్టారు. బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ సాయంతో పాఠశాల ప్రాంగణంలో క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. అయితే, ఈ తనిఖీల్లో ఎలాంటి పేలుడు పదార్థాలూ, అనుమానాస్పద వస్తువులూ లభించలేదు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈమెయిల్ ఐడీ ఆధారంగా బెదిరింపులకు పాల్పడిన వ్యక్తిని పట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. మరోవైపు బాంబు బెదిరింపులతో విద్యార్థులు, తల్లిదండ్రులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు.

# బిజినెస్

## నష్టాల్లో ముగిసిన మార్కెట్లు.. 212 పాయింట్లు తగ్గిన సెన్సెక్స్..



**-జూన్ 17(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం నష్టాల్లో ముగిశాయి. ఇజ్రాయెల్-ఇరాన్ యుద్ధం నేపథ్యంలో మదుపరులు అప్రమత్తంగా వ్యవహరించారు. మార్కెట్‌లో ఐటీ మినహా ఇతర సూచీలు నష్టాల్లో కొనసాగాయి. ఫలితంగా మార్కెట్లు పొద్దంతా ఒడిదుడుకులను ఎదుర్కొన్నాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 81,869.47 స్వల్ప లాభాల్లో మొదలైంది. ఆ తర్వాత కొద్దిసేపటికే మార్కెట్లు నష్టాల్లోకి జారుకున్నాయి. ఇంట్రాడేలో 81,890.15 పాయింట్ల గరిష్టానికి చేరిన సెన్సెక్స్.. అత్యల్పంగా 81,427.01 పాయింట్లకు పడిపోయింది.చివరకు 212.85 పాయింట్లు పతనమై.. 81,583.30 వద్ద ముగిసింది. ఇక నిఫ్టీ 93.10 పాయింట్లు దిగజారి.. 24,853.40 వద్ద స్థిరపడింది. ట్రేడింగ్‌లో దాదాపు 1,443 షేర్లు లాభపడ్డాయి. 2,384 షేర్లు పతనమయ్యాయి. నిఫ్టీలో అత్యధికంగా అదానీ ఎంటర్‌ప్రైజెస్, డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్, సన్ ఫార్మా, ఎటర్నల్, ఓఎన్‌జీసీ నష్టపోగా.. టెక్ మహీంద్రా, ఇన్ఫోసిస్, ఏషియన్ పెయింట్స్, టీసీఎస్, మారుతి సుజుకీ లాభాల్లో కొనసాగాయి. ఐటీ మినహా, ఫార్మా, మెటల్, ఆయిల్, గ్యాస్, ఆటో, రియాలిటీ, పీఎస్‌యూ బ్యాంక్ 0.5-2 శాతం పతనమయ్యాయి. బీఎస్‌ఈ మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు ఒక్కొక్కటి 0.5 శాతం తగ్గాయి.

## పుత్తడి ప్రియులకు గుడ్‌న్యూస్..

### ఒకేరోజు ఏకంగా ఎంత ధర తగ్గిందంటే..?



**-జూన్ 17(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
బంగారం ధరలు భారీగా తగ్గుముఖం పట్టాయి. ఆభరణాల వ్యాపారులు, స్టాకిస్టులు అమ్మకాలతో దేశ రాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ల బంగారం ధర ఒకే రోజు రూ.1200 తగ్గింది. తులం రూ.1,00,170కి చేరుకుంది. అదే సమయంలో 22 క్యారెట్ల గోల్డ్ సైతం రూ.1,100 తగ్గి తులం రూ.99,450కి చేరుకుంది. ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ ధ్రువీకరించింది. అయితే, వెండి ధర రూ.100 పెరిగి కిలోకు రూ.1,07,200కి చేరుకున్నది. ప్రపంచవ్యాప్తంగా.. స్పాట్ బంగారం ఔన్సుకు 3,380.65కి తగ్గింది. అదే సమయంలో అంతర్జాతీయ మార్కెట్‌లో స్పాట్ వెండి 0.44 శాతం పెరిగి ఔన్సుకు 36.47కి చేరుకుంది. ఇజ్రాయెల్-ఇరాన్ ఉద్రిక్తతలపై కాల్పుల విరమణకున్న అవకాశాల నేపథ్యంలో బంగారు వ్యాపారుల్లో సెంటిమెంట్‌ని పెంచిందని హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్ సీనియర్ విశ్లేషకుడు (కమోడిటీస్) సౌమిల్ గాంధీ పేర్కొన్నారు.ఇజ్రాయెల్‌తో పెరుగుతున్న ఉద్రిక్తతకు దౌత్యపరమైన పరిష్కారాల కోసం ఇరాన్ ప్రయత్నిస్తున్నందని పలు నివేదికలు తెలిపాయి. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు కొనసాగుతున్నప్పటికీ.. బంగారం ధర తగ్గుముఖం పడుతోందని మెహతా ఈక్విటీస్ వైస్ ప్రెసిడెంట్ రాహుల్ కలాంత్రి తెలిపారు. యూఎస్ ఫెడరల్ రిజర్వ్ ద్రవ్య విధాన సమావేశానికి ముందు రోజు గరిష్ట స్థాయి నుంచి వెండి ధరలు తగ్గాయని కల్రాంతి పేర్కొన్నారు. ప్రపంచ మార్కెట్‌లో అనిశ్చితి, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు బంగారం ధరలు పెరిగేందుకు అవకాశం ఉందన్నారు. యూఎస్ ఆర్థిక వ్యవస్థను అంచనా వేయడానికి పెట్టిబడిదారులు మే నెలలో రిటైల్ అమ్మకాలు, పారిశ్రామిక ఉత్పత్తి డేటాతో సహా యూఎస్ మైక్రో డేటాను గమనిస్తున్నారని అబాన్స్ ఫైనాన్షియల్ సర్వీసెస్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ చింతన్ మెహతా పేర్కొన్నారు.

## ఐఫోన్ 17 కంటే ట్రంప్ మొబైల్ చాలా చౌకగా..

### మరి ఇండియాలో ఎంత?




**-జూన్ 17(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఆయన కుటుంబం ట్రంప్ మొబైల్ తో ఫోన్ వ్యాపారంలోకి అడుగుపెడుతున్నారు. డొనాల్డ్ ట్రంప్ కుటుంబం మరో కంపెనీ ఏర్పాటుకు సిద్ధమైంది. మొబైల్ ఫోన్ కంపెనీని ప్రారంభించనున్నట్లు ట్రంప్ కుటుంబం తెలిపింది. కంపెనీ తన మొదటి ఆఫర్‌లో భాగంగా కొత్త 'T1 ఫోన్' '47 ప్లాన్' మొబైల్ నెట్‌వర్క్ సేవను ప్రకటించింది. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అసలు అధ్యక్ష ఎన్నికల ప్రచారం ప్రారంభించిన పది సంవత్సరాల తరువాత ట్రంప్ ఆర్గనైజేషన్ తన సొంత మొబైల్ ఫోన్ నెట్‌వర్క్‌ను ప్రారంభించాలని నిర్ణయించింది. ట్రంప్ మొబైల్ గా పిలువబడే ఇది ఆల్-అమెరికన్ సర్వీస్‌గా ప్రచారం చేయబడుతున్న నెట్‌వర్క్. అలాగే ట్రంప్ బ్రాండ్‌పై ఎక్కువగా ఆధారపడుతుంది.కొత్త మొబైల్ ఫోన్ నెట్‌వర్క్ ప్రారంభం ఖచ్చితంగా ట్రంప్ అనుచరులను ఆకర్షిస్తుంది. అయితే ఇది అమెరికా మొబైల్ మార్కెట్‌ను విస్తరించే విధంగా కాకుండా ట్రంప్ బ్రాండ్‌ను క్యాష్-ఇన్‌గా భావిస్తుంది. ట్రంప్ మొబైల్ ఒక మొబైల్ వర్చువల్ నెట్‌వర్క్ ఆపరేటర్ (MVNO). ఆపిల్‌తో పోటీ పడటానికి ట్రంప్ కంపెనీ అమెరికాలోని కష్టమర్ల కోసం ట్రంప్ మొబైల్‌ను ప్రారంభించింది. ప్రస్తుతం ఈ ఫోన్ ప్రీ-బుకింగ్ కోసం అందుబాటులో ఉంది. కానీ ఈ ఫోన్ అమ్మకానికి కొన్ని నెలలు వేచి ఉండాల్సి ఉంటుంది. నివేదికల ప్రకారం.. ట్రంప్ మొబైల్ ధర ఐఫోన్ 17కంటే తక్కువగా ఉండే అవకాశాలు ఉన్నాయి.

---

## కోహ్లి స్థానంలో అతడు..
# నంబర్ 5లో నాయర్..!

**-జూన్ 17(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
సచిన్ -అండర్సన్ ట్రోఫీ తొలి టెస్టు కోసం భారత బ్యాటింగ్ లైనప్ కూర్పు ఇంకా కొలిక్కి రాలేదు. సీనియర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలు ఏక కాలంలో వీడ్కోలు పలకడంతో టాపార్డర్‌లో ఎవరిని ఆడించాలి? అనేది కొత్త సారథి శుభ్‌మన్ గిల్(Subhman Gill) కు తలనొప్పిగా మారింది. తొలి టెస్టుకు ఇంకా మూడు రోజులే ఉన్నందున మాజీ కోచ్ రవి శాస్త్రి (Ravi Shastri) నంబర్ 3, నంబర్ 5లో ఎవరిని ఆడిస్తే జట్టుకు మంచిదో సూచించాడు.ఈ దశాబ్దంలో రోహిత్, కోహ్లీలు లేకుండా తొలిసారి భారత్ టెస్టు సిరీస్ ఆడుతోంది. దాంతో, వీళ్ల స్థానాన్ని భర్తీ చేయగల సమర్థులైన ఆటగాళ్ల వేటలో పడ్డారు కోచ్ గౌతం గంభీర్, కెప్టెన్ గిల్. ఈ నేపథ్యంలో రవి శాస్త్రి కీలక సూచలను చేశాడు. ఓపెనింగ్ జోడీగా యశస్వీ జైస్వాల్, కేఎల్ రాహుల్‌ను ఆడించాలని అభిప్రాయపడ్డాడు. విరాట్ రిటైర్మెంట్‌తో ఖాళీ అయిన మూడో స్థానంలో సాయి సుదర్శన్ సరైన ఎంపిక అని శాస్త్రి తెలిపాడు.అయితే.. యశస్వీ ఎంట్రీకి ముందు హిట్‌మ్యాన్‌తో కలిసి ఇన్నింగ్స్ ఆరంభించిన కెప్టెన్ గిల్ 4వ స్థానంలో, ఇంగ్లండ్ లయన్స్‌పై ద్వి శతకంతో చెలరేగిన కరుణ్ నాయర్ 5వ స్థానంలో ఆడితే బెటర్ అని మాజీ క్రికెటర్ వెల్లడించాడు. పేస్ ఆల్‌రౌండర్లుగా నితీశ్ రెడ్డి, శార్దూల్ ఠాకూర్‌లు జట్టులో ఉండాలని శాస్త్రి సూచించాడు. అంతేకాదు జూన్ 20న జరుగబోయే తొలి టెస్టుకు వేదికైన లీడ్స్‌లోని హెడింగ్లేలో వాతావరణం పేసర్లకు అనుకూలిస్తుందని.. మూడో పేసర్‌గా లెఫ్ట్ ఆర్మ్ పేసర్ అర్ష్‌దీప్ సింగ్, ప్రసిధ్ కృష్ణల మధ్య పోటీ తప్పదని చెప్పాడీ వెటరన్.





## వన్డే బ్యాటింగ్ ర్యాంకులు.. టాప్ ప్లేస్ కొట్టేసిన స్మృతి మంధాన

**దుబాయ్ -జూన్ 17(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
భారత మహిళా క్రికెటర్ స్మృతి మంధాన(Smriti Mandhana).. వన్డే బ్యాటింగ్ ర్యాంకుల్లో టాప్ ప్లేస్ కొట్టేసింది. తాజాగా రిలీజ్ చేసిన ర్యాంకుల జాబితాలో ఆమె అగ్రస్థానంలో నిలిచింది. 2019 తర్వాత భారత వైస్ కెప్టెన్ మంధాన మళ్లీ ర్యాంకుల్లో ప్రథమ స్థానాన్ని ఆక్రమించింది. దక్షిణాఫ్రికా కెప్టెన్ లౌరా వోల్వార్డ్.. ఇటీవల 19 పాయింట్లు కోల్పోయింది. దీంతో స్మృతి టాప్ వన్ నెంబర్ దిశగా దూసుకెళ్లింది. 727 రేటింగ్ పాయింట్లతో స్మృతి మందానా టాప్ ప్లేస్‌లో నిలిచింది. ఇంగ్లండ్ కెప్టెన్ నటాలీ స్కీవర్ బ్రంట్ 719 పాయింట్లతో రెండో ర్యాంక్‌లో ఉంది. వోల్వార్డ్ 719 పాయింట్లతో మూడవ స్థానంలో నిలిచింది. మందాన తర్వాత ర్యాంకు లిస్టులో ఉన్న ఇండియన్ బ్యాటర్లలో జెమీమా రోడ్రిగ్స్, హర్మన్‌ప్రీత్ కౌర్ ఉన్నారు. ఆ ఇద్దరూ 14, 15వ స్థానాల్లో నిలుచున్నారు.



# స్పోర్ట్స్

## సచిన్ జోక్యంతో దిగొచ్చిన ఇంగ్లండ్.. విన్నింగ్ కెప్టెన్‌కు 'పటౌడీ మెడల్'..!



**-జూన్ 17(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
భారత క్రికెట్ జట్టు ఇంగ్లండ్ పర్యటన ఖరారైనప్పటి నుంచి పటౌడీ ట్రోఫీ గురించి చర్చ కొనసాగుతోంది. అందుకు కారణం ఈ ఏడాది నుంచి ఇరుదేశాల దిగ్గజాలు సచిన్ అండర్సన్ పేర్లతో ట్రోఫీ నిర్వహిస్తామని ఇంగ్లండ్ ప్రకటించడమే. ఈ నేపథ్యలో భారత లెజెండరీ ఆటగాళ్లు సునీల్ గవాస్కర్, బీసీసీఐ పెద్దలు పటౌడీ పేరు మార్చవద్దని ఈసీబీకి విన్నవించారు. సచిన్ టెండూల్కర్ ఐసీసీ ఛైర్మన్ జై షాలు సైతం ఆనవాయితీ ప్రకారం ఆయన పేరుతో ట్రోఫీ జరపాలని సూచించారు. ఈ ఇద్దరి విజ్ఞప్తితో దిగొచ్చిన ఇంగ్లండ్ బోర్డు కీలక నిర్ణయం తీసుకుంది.'ఈ ఏడాది నుంచి భారత్, ఇంగ్లండ్ టెస్టు సిరీస్‌ను పటౌడీ పేరుతో కాకుండా సచిన్- అండర్సన్ ట్రోఫీగా నిర్వహించాలని ఈసీబీ నిర్ణయించింది. అయితే.. అలా చేయడం దిగ్గజ ఆటగాడైన పటౌడీని అగౌరపరచడమేనంటూ పలువురు భారత క్రికెటర్లు మండిపడ్డారు. తన పేరుతో ట్రోఫీ జరపాలనుకుంటున్న ఈసీబీకి టెండూల్కర్ ప్రత్యేక విన్నపం చేశాడు. ఎట్టిపరిస్థితుల్లోనూ ఇరుదేశాల సిరీస్‌లో పటౌడీ పేరు ఉండేలా చూడాలని కోరాడు. దాంతో, సానుకూలంగా స్పందించిన ఈసీబీ.. విన్నింగ్ కెప్టెన్‌కు 'పటౌడీ మెడల్'ను కానుకగా ఇస్తామని తెలిపింది' అని మంగళవారం బీసీసీఐ ఓ ప్రకటనలో వెల్లడించింది.

**75 ఏళ్లకు గుర్తుగా..**
భారత్, ఇంగ్లండ్‌ల మధ్య తొలి టెస్టు సిరీస్‌కు 2007లో 75 ఏళ్లు పూర్తి అయ్యాయి. ఈ సందర్భంగా ఇరుదేశాల బోర్డులు ఇంగ్లండ్‌లో జరుగబోయే సిరీస్‌ను మన్సూర్ అలీ ఖాన్ పటౌడీ పేరుతో నిర్వహించాలని నిర్ణయించాయి. అప్పటినుంచి 2024 వరకూ పటౌడీ పేరుతోనే ట్రోఫీని జరిపారు. అయితే.. నిరుడు జేమ్స్ అండర్సన్ వీడ్కోలు పలకడంతో అతడిని గౌరవించాలనుకుంది ఈసీబీ. అందుకే.. పటౌడీ ట్రోఫీకి మంగళం పాడి.. భారత లెజెండ్ సచిన్ టెండూల్కర్ పేరును జతచేసింది. ఈ ఏడాది నుంచి సచిన్ - అండర్సన్ ట్రోఫీ నిర్వహిస్తామని ఇంగ్లండ్ బోర్డు తెలిపింది.